ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 03, అక్టోబర్ 2023 16 పేజీలు


## జైలు నుంచి విడుదల కాగానే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలి

జిల్లా సేషన్ జడ్జ్ వసంత్ పాటిల్, ఏఎస్పీ పారితోష్ పంకజ్




2వ పేజీలో...



# విద్యార్థులకు.. తప్పని తిప్పలు

2 లో..



అక్టోబర్ 5 నుంచి ఎస్ఏ-1 పరీక్షలు

పుస్తకాల పంపిణీకి విద్యార్థి సంఘాల డిమాండ్

**ఖమ్మం ఎడ్యూకేషన్, ప్రభాతవార్త**

విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడిచింది. 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాలల పున:ప్రారం భం నాటికి సరిపడా పాఠ్యపుస్తకాలు అందచేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. అన్ని సబ్జెక్టు లకు సంబంధించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడంతో చదువులో విద్యార్థులు వెనుకబడి పోతున్నారు. సిసిఈ పద్ధతిలో ప్రథమ తరగతి నుంచి పద వ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు తప్పని సరిగా ఉండాలి. ఉపాధ్యాయులు విద్యా బోధన చేసే సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా పాఠ్యపుస్తకాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఈ నేపథ్యం లో నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు.

కొందరు విద్యార్థులు గత విద్యాసంవత్స రానికి సంబంధించిన పాత పాఠ్యపుస్తకాలతో సరిపెట్టుకుంటున్నారు. పుస్తకాల అవసరం ఉన్నందున పాత పుస్తకాలను వినియోగించక తప్పడం లేదు. పలు సబ్జెక్టులకు సంబంధించి పార్ట్-1 పుస్తకాలు రాగా పార్ట్-2 పుస్తకాలు రాలేదు. దీంతో విద్యార్థులు నష్టపోవాల్సి న పరిస్థితి నెలకొంది. పాఠశాలల్లో ముమ్మరంగా తరగతులు జరుగుతున్నాయి. నిర్ణయించిన షెడ్యూల్, విద్యాశాఖ



2వ పేజీలో...

నిరుపేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే..

# కేసీఆర్ సంకల్పం

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

అభివృద్ధి కార్యక్రమాలకు పువ్వాడ శంకుస్థాపన





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 15, 27, 28వ డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రూ.16.90 కోట్ల పనులకు శంకుస్థా పనలకు సోమవారం ప్రారంభో త్సవాలు చేశారు. 15వ డివిజన్ అల్లీపురంలో రూ.9.80 కోట్లతో నిర్మించిన 168 డబుల్ బెడ్ రూం ఇళ్లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించాఆరు. ఎస్ఎఫ్‌సీ నిధులు రూ.2కోట్లతో నిర్మించిన అధునాతన వైకుంఠధామంను ప్రారంభించారు. రూ.1.50 కోట్లతో నూతనంగా నిర్మింఇన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.90లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుడా నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్స్‌ను ప్రారంభించారు. పుట్ట కోటలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.50లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 27వ డివిజన్‌లో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.15లక్షలతో నిర్మించ

పంచాయతీ టూ..

# పొలిటికల్ ఎంట్రీ

జనాదరణ లేక డబ్బుతో పొలిటికల్ గేమ్

ఉన్నత పదవికి సైతం రాజీనామా

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**

సర్కార్ కొలువును వదులుకుని ఓ అధికారి ఇప్పుడు పొలిటికల్ సీటు కోసం నిచ్చెనేస్తున్నాడు... ఇక్కడ సంపాదించిన సొమ్ముతో ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నాడు... ఈ నేపధ్యంలోనే తన పదవికి సైతం రాజీనామా చేసి మరీ ఈసారి ఎన్నికల్లో పోటీ పడేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీరాజ్ శాఖలో ఉన్నతాధికారి ఇప్పుడు ఎమ్మెల్యే స్థానానికి పోటీ పడుతున్నారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి పొలిటికల్ ఫీల్డ్ లోకి ఎంట్రీ అవుతున్నట్లు అవగతమైంది. తనకు జనాదరణ లేకపోయినా కానీ తాను కొలువులో ఉన్న



2 లో..



వివరాలు లోపలి పేజీల్లో...

ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటిచెప్పిన

# మహనీయుడు గాంధీజి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా గాంధీ జయంతి

## విద్యార్థులకు తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి..)

క్యాలెండర్ ప్రకారం సిలబస్‌లు క్యాలెండర్ ప్రకారం సిలబస్‌లు పూర్తి చేయాల్సి వుంటుంది. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యాబోధనలో స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-2 పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు పొందిన మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు కూడా చేశారు. ఎస్ఎ-1 పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 5 నుంచి 11 వరకు ఎస్ఎ-1 పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 12 నుంచి 25 వరకు ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించింది. నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోవడం ఎంతమేరకు సమంజసమంటున్నారు. పరిస్థితులను చూస్తే దసరా సెలవుల అనంతరమే మిగిలిన పాఠ్యపుస్తకాలు వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈలోపే ఎస్ఎ-1 పరీక్షలు పూర్తవుతాయి. అక్టోబర్ 5 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎ-1 పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాల బండిల్స్ కూడా ఆయా మండలాల విద్యాశాఖాధికార్యాలయాలకు చేరినట్లు సమాచారం. జిల్లాకు కేటాయించిన పుస్తకాలు అన్ని నేటికీ రాకపోవడం శోచనీయమని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్ఎంసి సభ్యులు అంటున్నారు.

పాఠ్యపుస్తకాల విషయంలోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. మన ఊరి మన బడి మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు యూనిఫాం, వారంలో మూడు రోజులు రాగి జావ అందచేస్తున్నారు. దసరా కానుకగా ముఖ్యమంత్రి బ్రేక్‌పాస్ట్ పథకం కూడా అమలు చేసేందుకు నిర్ణయించారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలైన సరిపడా పాఠ్యపుస్తకాలు అందించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. పాఠ్యపుస్తకాల విషయంలో విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా, మండలకేంద్రాల్లో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికపై పాఠ్యపుస్తకాలను ముద్రించి ఆ విద్యార్థులకు సరిపడా అందచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# జైలు నుంచి విడుదల కాగానే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలి

**-క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకోవద్దు**

**-భద్రాద్రి సబ్ జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం**

**-పాల్గొన్న జిల్లా సేషన్ జడ్జ్ వసంత్ పాటిల్,ఏఎస్పీ పారితోష్ పంకజ్**



భద్రాచలం ప్రభాతవార్త:

మానవులుగా జన్మించిన తర్వాత క్షనికమైనమైన ఆవేశంలో తప్పులు చేయడం మానవులకు సహజమని, అనవసరంగా పొరపాట్లు చేసి జైలుకు రావడం వలన సమాజంలో ప్రతిష్ట పాలు కావడమే కాక, మీ కుటుంబాలకు కూడా చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి తప్పులు చేయకుండా ఇది కేవలం గుణపాఠంగా భావించి, జైలు నుంచి విడుదల కాగానే మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా సేషన్ జడ్జ్ వసంత్ పాటిల్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా భద్రాచలంలోని సబ్ జైల్ ఆవరణలో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ఏఎస్‌పి పారితోస్ పంకజ్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, సబ్ జైల్‌ల్లోని పరిసరాలను పరిశీలించి, గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ జైల్‌లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు కొన్ని సూచనలు ఇస్తూ, ఇది కేవలం గుణపాఠంగా భావించి ఇక ముందు ఎటువంటి తప్పులు చేయకూడదని మనకు మహాత్మా గాంధీ చూపించిన మార్గంలో చేయకూడదని మనకు మహాత్మా గాంధీ చూపించిన మార్గంలో నడుచుకుంటూ సత్యం, అహింస అన్న సూత్రాలను పాటించి గాందేయవాదాన్ని అవర్చుకోవాలని, ఎన్ని అవాంతరాలు వచ్చినా సత్యమును మాత్రమే పలకాలని, అబద్ధం చెప్పకూడదని, ఎదుటి మనిషి కావలసికొని హింసను ప్రేరేపిస్తే తొందరపడి తప్పులు చేయకూడదని, దీనిని ప్రతిరోజు మననం చేసుకొని హింసను విడనాడి అహింసా మార్గంలో నడవాలని, జైలు నుంచి బయటకు వెళ్లిన తర్వాత మంచి పనులు ప్రారంభించి మీ యొక్క జీవితాన్ని బాగు చేసుకొని మీ కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇక్కడ చూస్తున్న వాతావరణం బట్టి ఖైదీల్లో మంచి మార్పు కనిపిస్తుందని, ఇదే మార్పును అలవాటు చేసుకుని ఎటువంటి తప్పులు చేయకుండా మీ యొక్క జీవితాన్ని బాగు చేసుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. చిన్నతనంలో మనకు విద్యాబద్ధులు నేర్పించచేది గురువని, పెద్దగా అయిన తర్వాత మన తల్లిదండ్రులు మనం సక్రమ మార్గంలో నడవడానికి అనేక రకాలుగా ప్రయత్నిస్తూ ఉంటారని, కానీ చెడు సావాసాల వలన మన జీవితాన్ని పాడు చేసుకుంటూ తొందరపాటు తనంతో తప్పులు చేయడం వలన మన భవిష్యత్తును మనమే పాడు చేసుకుంటున్నామని, అందుకు సొసైటీలో మంచిగా మెలగాలంటే తొందరపడి తప్పుడు ఆలోచనలు మనసులో పెట్టుకోకుండా మంచి పనులు చేయడం అలవాటు చేసుకోవాలని, దీనివలన ఎవరు చెడు మార్గంలో పయనించరని ఆయన అన్నారు. అనంతరం ఏఎస్పీ పారితోస్ పంకజ్ మాట్లాడుతూ.. తనది బీహార్ రాష్ట్రమని వేరే రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జైలులో సౌకర్యాలు చాలా బాగున్నాయని, ఖైదీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మీరు తెలిసి తెలియక తప్పులు చేసి జైలుకు వచ్చిన తర్వాత మీలో మార్పు రావానలి పోలీస్ వాఖ కోరుతుందని, మీరు ఖైదీలమని ఆలోచన మీ మనసులో కలగకుండా ఇల్లును మరిపించేలా చక్కటి వాతావరణంలో ఉండే విధంగా జైలు అధికారులు మీ పట్ల శ్రద్ధ చూడడం చాలా బాగుందని ఆయన అన్నారు. మీరందరూ సత్ప్రవర్తనతో కలిసిమెలిసి ఉండి జైలు నుండి విడుదల కాగానే సొసైటీలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని, ఇకముందు ఎటువంటి తప్పులు చేయను అని దృఢ సంకల్పంతో మనసులో అనుకొని స్వేచ్ఛగా జీవించే విధంగా మీ యొక్క జీవితాన్ని బాగు చేసుకోవాలని ఆయయన అన్నారు. అనంరతం సబ్ జైల్ పర్యవేక్షకుడు ఉపేందర్ మాట్లాడుతూ.. తెలిసి, తెలియక చేసిన పొరపాట్ల వలన జైలుకు వచ్చిన ఖైదీలకు ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు, వారి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రకరకాల వ్యక్తిత్వం గల ఖైధీలు వస్తుంటారని, వారిలో మార్పు రావడానికి మా సిబ్బంది అందరూ వారితో కలిసి మెలిసి ఉండి, వారు స్వతహాగా జీవించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని, వారికి నచ్చిన రంగంలో శిక్షణ ఇప్పించి వారిలో స్ఫూర్తి నింపి, వారు స్వతహాగా జీవించడానికి వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, త్వరలో పెట్రోల్ పంపులు కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నామని, ప్రస్తుతం కొందరు ఖైదీలకు వివిధ పెట్రోల్ పంపుల్లో పనిచేసి జీవనోపాధి పెంపొందించుకోవడానికి మా వంతుగా అవకాశాలు కల్పించామని అన్నారు. ఖైదీల సంక్షేమం దినోత్సవం రోజున పురుషులు, మహిళా ఖైదీలకు వివిధ క్రీడలు నిర్వహించామని, చెస్‌లో బాబా, స్వామి నిరంజన్, క్యారమ్స్‌లో రవి, రాజన్న, పాటల పోటీలలో రమేష్, నరసింహారావు, వ్యాసరచనలో ఏ.వంశీ, ముగ్గుల పోటీలలో అనూష, రాజకుమారి, మంచి ప్రవర్తన కలిగిన ఖైదీలలో భద్రయ్య, యేసులకు జిల్లా ఏఎస్‌పిచే బహుమతి ప్రధానం చేయించడం జరిగిందని, అనంతరం ఖైదీలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుర్గాబాయి, ఎంసిహెచ్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య, జయం ఎఫ్ సి రామారావు, వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవదానం, కోర్టు సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిరుపేదలు కూడా ఆత్మగౌరవంతో బతకాలి అన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం

(మొదటి పేజీ తరువాయి..)

ఖర్చు లేకండుడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి నిరుపేదలను కొత్తింట్లోకి పంపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్తి పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా ఉన్నదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పని చేస్తున్నదన్నారు. ప్రజలు కూడా పని చేసే ప్రభుత్వాలకు అండగా నిలవాలని మంత్రి కోరారు. దీనికి అదనంగా సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కలను కేసీఆర్ నెరవేర్చాలని అన్నారు. ఇన్ని నిధులు గతంలో ఎప్పుడైనా చూసారా చెప్పాలన్నారు. ఇది మన బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ మన ప్రభుత్వాన్ని గెలిపుంచుకుని మరింత అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు రావూరి కరుణ సైదుబాబు, పగడాల శ్రీవిద్య, గజ్జెల లక్ష్మి వెంకన్న, విద్యుత్ ఎస్ఈ సురేందర్, అర్ అండ్ బీ ఈఈ శ్యాం ప్రసాద్, ఆర్డీఓ గణేష్, తహసిల్దార్ స్వామి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ భీరెడ్డి నగచంద్రా రెడ్డి, సంక్రాంతి నాగేశ్వరరావు, ధనాల శ్రీకాంత్, కోటయనఎయ, బొమ్మా రాజేశ్వరరావు, యర్రా అప్పారావు, కన్నం ప్రసన్న, డీఈ నవ్యజ్యోతి, కొప్పెర నర్సింహారావు, పత్తికొండ శ్రీనివాస్, వడ్డేలి లెనిన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ టూ పొలిటికల్ ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి..)

ఏమో కానీ ఏకంగా సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆయన వ్యూహ రచన చేస్తున్నారు. మాస్ లీడర్‌గా పేరుగాంచిన వారికే దక్కని పదవులు తన దగ్గరున్న డబ్బులను ఎరగా చూసించి పదవిని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. పైగా ఉన్న ఊరుకు, కన్న వారికి పేరు తేవాలనే సెంటిమెంట్ డైలాగ్‌లు చెప్తూ ఓటర్లను కలుసుకుంటున్నట్లు తెలుస్తోంది. సదరు అధికారి పంచాయతీరాజ్ శాఖలో అందినకాడికి దోచుకొని ఆ డబ్బులను ఎలా ఖర్చు చేయాలో తెలియక, లేదా ఇంకా తాను పదవిలోనే ఉంటే తనపై, తాను సంపాదించిన అక్రమ ఆస్తులపై సీబీఐ విచారణ జరుపుతుందేమోనన్న భయంతోనే ముందుగా పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. తాను కూర్చున్న బల్లకింద చెయ్యి పెట్టి లక్షలు లంచం తీసుకొని అయిన దానికి, కాని దానికి సంతకాలు చేస్తూ కోట్లకు పడగలెత్తిన సదరు అధికారిపై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.

## పినపాక ఏజెన్సీలో రోడ్లకు మహర్ధశ

**-అన్నింటా అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**-మణుగూరులో రూ.87లక్షల రోడ్ల పనులకు శంకుస్థాపనలు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :



పినపాక ఏజెన్సీల్లోని అన్ని గ్రామాల్లో రోడ్లకు మహర్ధశ పట్టిందని ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం, సమితి సింగారం పంచాయతీలో రూ.87 లక్షల విలువగల రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. అన్నింట అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు అందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. కొందరూ విపక్షాల నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక పగటి వేశగాళ్లగా గ్రామాల్లోకి వచ్చి అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అసత్య ఆరోపణలు, అబద్దాలు మాట్లాడే నాయకులకు ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారని అన్నారు. పల్లెల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీటీసీ సభ్యులు రమ్య, బాబురావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తుంగల చంద్రకళ, రమా తదితరులు పాల్గొన్నారు.

# గాంధీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, అక్టోబర్1, (ప్రభాతవార్త):**
జాతి పిత మహాత్మాగాంధీ మరియు భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రిల జయంతి వేడుకలను సోమవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి మరియు జాతీయ రహదారి పక్కన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనాడు ఆంగ్లేయుల పాలనలో ఉన్న దేశాన్ని మహాత్మా గాంధీ సత్యాగ్రహం, అహింసా పేరుతో నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి ఆంగ్లేయుల పాలన నుండి దేశానికి విముక్తి కల్పించిన గొప్ప మహనీయుడు , జాతి పిత మహాత్మా గాంధీ అని ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడలలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి రెండవ ప్రధానిగా పని చేసిన లాల్ బహద్దూర్ శాస్త్రి స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పని చేసి జై జవాన్, జై కిసాన్అనే నినాదంతో ఉద్యమాలు నడిపారని వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని ఎమ్మెల్యే సండ్ర పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ విగ్రహానికి



నివాళ్లు అర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, కంటె నాగలక్ష్మి, అనీల్, రఘు, బీఆర్ఎస్ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె రఫి, మల్లూరు అంకం రాజు, మండల యువజన విభాగం అధ్యక్షులు వల్లభనేని పవన్, బిఆర్ఎస్ నాయులు మాధురి మధు, నడ్డి ఆనందరావు, వేములపల్లి మధు, మేకల నర్సింహారావు, నడ్డి ఆనందరావు, మిద్దె శ్రీను, ఎ. కృష్ణారావు, కో ఆప్షన్ సభ్యులు రూత్ కృష్టియాన, తడికమళ్ల ప్రకాష్‌లు ఉన్నారు.



బెటాలియన్‌లో గాంధీజి జయంతి వేడుకలు : జాతి పిత మహాత్మాగాంధీ మరియు లాల్ బహద్దూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుకలను మండల పరిధిలోని బి. గంగారం బెటాలియన్‌లో కమాండెంట్ పి. వెంకట రాములు ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహద్దూర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం నమ్మిన సిద్దాంతాలు అహింస, సత్యం, సత్యాగ్రహం సహాయనిరాకరణ ఆయుధాలని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరు వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి ఎం. ఉదయ్ భాస్కర్, ఆర్. నాగేశ్వరరావు, ఆర్ఐలు, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీకి నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**సత్తుపల్లి, అక్టోబర్ 1, (ప్రభాతవార్త):**
జాతి పిత మహాత్మాగాంధీ మరియు భారతదేశ రెండవ ప్రధాని మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రిల జయంతి వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరు వేరుగా మహాత్మాగాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి సోమవారం ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆనాడు భారత దేశాన్ని బ్రిటీష్ పాలన నుండి భారతదేశానికి విముక్తి కల్పించడానికి అహింస, సత్యాగ్రహం అనే ఆయుదాలతో మహాత్మాగాంధీ పోరాడి దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, మాజీ డిసిసిబి చైర్మన్, మాన్‌ఫెస్టో కమిటి మెంబర్ మువ్వా విజయ్ బాబులు అన్నారు

వారితో పాటు నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మజ్యోతి రవీంధర్ రెడ్డి,



గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు ఉడతనేని అప్పారావు, గాదె రెడ్డి సుబ్బారెడ్డి, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, టెక్స్ మె రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, మారుతి బాబురావు, పూచి గోవర్ధన్ , బొగి వీరస్వామి, మానస నాని, నాగళ్ల భాస్కర్లు ,కాలినేని సా యి, సత్తెనపల్లి సురేష్,అనీల్ తదితరు లున్నారు.

**గాంధీజికి నివాళులు అర్పిస్తున్న రాఘుమయి**

జాతిపిత మహాత్మాగాంధీ, దేశ రెండవ ప్రధాని మంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ



వేడుకలలో గాంధీజీ, లాల్ బహుద్దూర్ శాస్త్రిల విగ్రహాలకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డా. మట్టా రాఘమయి దయానంద్, జాతీయ బీసి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్‌లు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు మలిరెడ్డి మురళీ రెడ్డి, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసీ కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, మొరిశెట్టి సాంబశివరావు, దోమ ఆనంద్, నాగభూషణం, వంగరి రాకేష్, మట్టా చెన్నారావు, ప్రక్కద్దీన్, మట్టా చెన్నారావు, మారేశ్వరరావు పాల్గొన్నారు.

# బాబు అరెస్టుకు నిరసనగా తెలుగు మహిళల నిరాహారదీక్ష





**సత్తుపల్లి, అక్టోబర్1, (ప్రభాతవార్త):**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్రా సిఎం జగన్ అక్రమ కేసులు అరెస్టు చేయించి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ జాతి పిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ఆమె దీక్షకు మద్దతుగా సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని తెలుగు మహిళలు బుధవారం పెద్ద ఎత్తున నిరసన దీక్ష చేపట్టారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి పేద ప్రజల సంక్షేమం కోసం పాటు పడి గొప్ప పరిపాలనా దక్షుడిగా పేరుగడించి రాష్ట్రంలోనే కాక, దేశ మరియు విదేశాలలో సైతం చంద్ర బాబు నాయుడు పేరు గడించారని, అలాంటి నాయకుడిపై జగన్ అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు పోట్రు సరస్వతి, తెలుగుదేశం నాయకులు పోట్రు రామారావు, వేంసూరు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి . బొంతు భాస్కర్‌రావులు , సత్యవతి, సరోజిని, కుమారి, దమయంతి, రావి శ్రీదేవి, భీమిరెడ్డి మురళీరెడ్డి, కొప్పుల నాగేశ్వరరావు, చల్లగుళ్ల రాములు, మధు, ఎం. బోల, సత్యనారాయణ, ప్రసాద్; ప్రభాకరావు తదితరులు అక్రమ అరెస్టును నిరసిస్తూ దీక్ష చేపట్టారు.

# నేరాలు-దారుణాలు

## ఉప సర్పంచ్ శ్రీనివాసరావుకు నివాళ్లు అర్పించిన పొంగులేటి



**సత్తుపల్లి, అక్టోబర్1, (ప్రభాతవార్త):**
స త్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బొడ్డు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యకారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్, మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మాన్‌పెస్టో మెంబర్ మువ్వా విజయ్ బాబులు సోమవారం బుగ్గపాడులోని ఆయన స్వగృహానికి వెళ్లి శ్రీనివాసరావు చిత్ర పటానికి పూల మాలలువేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సోదరుడు బొడ్డు శివ కుమార్ (శివ) ,వారి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పొంగులేటి వెంట డిసిసిబి డైరెక్టర్ తుల్లూరి బ్రహ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డా అమ్ములు, కిషోర్, కాంతారావు, శ్రీను, తదితరులున్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపిన ఆశాలు



**తల్లాడ, అక్టోబర్ 02, (ప్రభాతవార్త)**
మండల కేంద్రమైన తల్లాడలో ఆశా వర్కర్లు చేపట్టిన దీక్షలో భాగంగా సోమవారం జాతి పిత గాంధి జయంతిని పురస్కరించుకుని తల్లాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ రాణి, పద్మ, జ్యోతి, నాగలక్ష్మి, ధనలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**తల్లాడ, అక్టోబర్ 02, (ప్రభాతవార్త)**
మహాత్మాగాంధి 154వ జయంతి సందర్భంగా ఆర్యవైశ్యులకు ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యులను ఆదుకోవాలని మండల కమిటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమవారం వాసవి కళ్యాణ మండపం ఆవరణలో మండల అధ్యక్షుడు నంబూరి మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాంధి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ఇటీవల వైరా మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ఎన్నికైన జవ్వాజి సుబ్బారావును సన్మానించగా ఆర్యవైశ్యులు కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం శేషగిరిరావు, దారా శ్రీను, జవ్వాజి నరసింహారావు, నేరెళ్ళ చిన్నస్వామి, అనుమోలు సర్వేశ్వరరావు, జవ్వాజి పెద్ద నగేష్, చిన్న నగేష్, మిట్టపల్లి నరసింహారావు, నంబూరి శ్రీను, నంబూరి నవీన్, నంబూరి కనకదుర్గా ప్రసాద్, బండారు భద్రయ్య, వేమిశెట్టి జగదీష్, వెచ్చా సుధాకర్, వేమిశెట్టి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం 141/ఏ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీనగరం ములకపాడు గ్రామాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ ఎస్‌పీఎం భాషా ఆధ్వర్యంలో సిబ్బంది లక్ష్మీనగరంలోని ఎస్‌బీఐ బ్యాంకు బస్టాండ్ కిడ్స్ పాఠశాల, ములకపాడు గ్రామంలో చెత్తా, చెదారాన్ని తొలగించారు. లక్ష్మీనగరం నుండి ములకపాడు వరకు రోడ్డు పక్కన ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానాన్ని నిర్వహించారు. పలువురు సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ విగ్రహానికి ఆశావర్కర్‌ల వినతిపత్రం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




గాంధీ జయంతి సందర్భంగా పలువురు ఆశావర్కర్‌లు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి తమ సమస్యలను వినతిపత్రాన్ని పొందుపరిచి విగ్రహానికి అందజేసి నిరసన తెలిపారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల మధు మాట్లాడుతూ .. ఆశావర్కర్‌ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఆశావర్కర్‌ల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ ప్రతినిధులతో చర్చలు జరపాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకుడు మర్మం చంద్రయ్య, ఆశావర్కర్‌ల మండల కార్యదర్శి శిరోమణి, మట్టా నర్సు, జానకి, సరస్వతి, తులసి, రమణ, లక్ష్మి, వీరమ్మ, కమల, కృష్ణవేణి, చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో గాంధీజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆశయాలను, ఆయన మహాత్మునిగా ఎదిగిన విధానాన్ని, మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతం ప్రపంచం దేశాలకే ఆదర్శమని బార్ల నాగమణి కొనియాడారు. స్వతంత్రోద్యమంలో మహాత్ముని పాత్ర మరువలేనిదని అది ప్రపంచ దేశాలకే ఆదర్శమని తెలిపారు. అనంతరం మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, సీనియర్ నాయకులు పుట్టి ముత్యం, తోకల రాంబాబు, యువ నాయకుడు లక్ష్మణ్, చన్నం రమేష్, సత్యనారాయణ, గణేష్, ఎస్కే మైబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే భారాస ప్రభుత్వ ధ్యేయం

**-నియోజకవర్గంలో 11వేల ఎకరాల పోడుభూములకు పట్టాలిచ్చిన ఘనత కేసిఆర్‌దే**

**-భద్రాద్రి, భద్రాద్రి రామాలయం అభివృద్దే మా ఎజెండా ..**

**ఎమ్మెల్సీ తాత మధు**

**-ఒక్కఛాన్స్ ఇవ్వండి .. అభివృద్ధి చేసి చూపిస్తాం**

**-మీలో ఒకడిని .. మీ ప్రాంత వాసిని ఆశీర్వదించండి**

**-నియోజకవర్గాన్ని వేలాది కోట్లతో అభివృద్ధి చేస్తా**

**-ముంపు నుండి భద్రాద్రికి విముక్తి కల్పిస్తా .. డా.తెల్లం**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భారత రాష్ట్ర సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ తాత మధు సోమవారం భద్రాచలం కేకే ఫంక్షన్ హాల్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. భద్రాచలం భారాస నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, నియోజకవర్గంలోని 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ తాత మధు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో స్థానిక శాసనసభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్యపై అనేక విమర్శలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి అధికార పక్షాన్ని విమర్శిస్తూ కాలం వెల్లదీశారని, ఈ 5 సంవత్సరాలలో ఎమ్మెల్యే వీరయ్య చేసిన అభివృద్ధి ఏమీ లేదని జరిగిన అభివృద్ధి అంతా కేసిఆర్ చేసిందేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అమాయక గిరిజనులను నక్సలైట్‌ల పేరుతో హింసిస్తూ జైలుపాలు చేశారని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తున్నాయని, హైద్రాబాద్ అభివృద్ధిని చూసి అనేక మంది ప్రముఖులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పేదవాళ్ళకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకం అందని ఏ ఒక్క కుటుంబమైనా భద్రాచలం నియోజకవర్గంలో ఉందా అని అన్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, కుష్టి వ్యాధి గ్రస్తులకు ఆసరా పథకం అమలు చేస్తూ లక్షలాది మంది పేదవారిని ఆదుకుంటున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలైన్‌లలో ఉండే వారని, నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, రైతులకు అవసరమైన ఎరువులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నాయని, నియోజకవర్గంలో రైతు బంధు పథకం ద్వారా 25వేల మంది రైతులు లబ్ధిపొందుతున్నారని, అదేవిధంగా 15వేల మంది రైతు భీమా సౌకర్యం పొందుతున్నారని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా భద్రాచలం నియోజకవర్గంలోని 5 మండలాలల్లోనే 11వేల ఎకరాల పోడు భూమి పట్టాలను ఇచ్చి వాటికి రైతు బంధు అమలు చేసిన ఘనత కేసిఆర్‌కే చెందుతుందని తాత మధు అన్నారు. రైతు శ్రేయస్సే బీఆర్ఎస్ ఆకాంక్ష అని అన్నారు. అనేక సంవత్సరాలు తరబడి ఎదురుచూసిన గిరిజన రైతులకు పోడు భూమి పట్టాలు ఇచ్చి వారి జీవితాల్లో కేసిఆర్ వెలుగులు నింపారని అన్నారు.

**-భద్రాద్రి, భద్రాద్రి రామాలయం అభివృద్దే మా ఎజెండా**

రాష్ట్ర విభజన అనంతరం అన్ని విధాలుగా నష్టపోయిన భద్రాచలం, భద్రాచల రామాలయం అభివృద్ధికి కేసిఆర్ కట్టుబడి ఉన్నారని, అందులో భాగంగానే ఇటీవల రూ.60కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్సీ మధు అన్నారు. భద్రాచల అభివృద్ధికి అవసరమైన నిధులను హ్యాట్రిక్ కొట్టబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటాయించి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. భద్రాచలం వాసుల ఆకాంక్ష పటిష్టమైన కరకట్ట నిర్మాణం చేసి చూపిస్తామని అన్నారు. ఇప్పటికే భారాస ప్రభుత్వం అనేక ప్రభుత్వ పథకాలను నియోజకవర్గంలో అమలు చేస్తుందని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన డా.తెల్లం వెంకటావును గెలిపించి భద్రాచలం అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

**-ఒక్కఛాన్స్ ఇవ్వండి .. అభివృద్ధి చేసి చూపిస్తాం**

**-ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం**

పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు అనంతరం నియోజకవర్గ భారాస అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. నేను మీలో ఒకడిని .. మీ ప్రాంత బిడ్డను .. మీతోనే పెరిగాను .. ఒక్కఛాన్స్ ఇవ్వండి .. భద్రాద్రిని అభివృద్ధి చేసి చూపిస్తా అని పాత్రికేయ సమావేశం సాక్షిగా ప్రజలను కోరారు. గత మూడు పర్యాయాలు ఈ ప్రాంతం పోటీ చేశానని, ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. నియోజకవర్గంలో గ్రామగ్రామాన తిరిగి ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిని అని, ప్రతి క్షణం బీద ప్రజల ఆరోగ్యం కొరకు సేవలందిస్తూ ఉన్నానని అటువంటి నన్ను నియోజకవర్గ ప్రజలు తప్పక ఆదరిస్తారన్న నమ్మకం ఉందని అన్నారు. సోమవారం నుండి నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్‌లందరిని కలుపుకుని ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారాస హ్యాట్రిక్ సాధించడం ఖాయమని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అయిన భారాస అభ్యర్థినే నియోజకవర్గంలో గెలిపిస్తే అభివృద్ధి అధిక నిధులు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. ఒక ఛాన్స్ ఇవ్వండి వేలాది కోట్ల నిధులు తీసుకొచ్చి భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. భద్రాచలంను ముంపు నుండి విముక్తి కలిగిస్తానని, అవసరమైతే కరకట్టకు ఎన్ని కోట్ల నిధులనైనా సాధించి పటిష్టమైన కరకట్టను నిర్మిస్తామని అన్నారు. మీ ప్రాంతం నుండి మీ బిడ్డను గెలిపించి అసెంబ్లీకు పంపించండి మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరించి తీరుతానని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**-గులాబీ జెండా వెంట యావత్ ప్రజానీకం**

**-ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల మొరంపల్లి బంజర గ్రామానికి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో మాజీ బిజెపి మండల అధ్యక్షులు గడ్డం సతీష్ ఆధ్వర్యంలో ఆయనతోపాటు బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి సుమారు 100కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ రేగా కాంతారావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పారీల నుంచి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు రైతు భీమా కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పింఛన్లు అందిస్తున్న తీరును చూసి ఇతర రాష్ట్రాల ముఖ్య మంత్రులు తెలంగాణను ఆదర్శవంతంగా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సీఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్నాయి అని తెలిపారు. గత ప్రభుత్వాలు తాగునీరు అందక నిత్యం ప్రజలు రోడ్డుపైకి వచ్చేవారని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తునట్లు తెలిపారు. రానున్న ఎన్నికలలో గులాబీ జెండా విజయం నల్లేరు పై నడిచేనని బిఆర్ఎస్ పార్టీకి హ్యాట్రిక్ ఖాయమని మూడోసారి సీఎం కేసిఆర్ పట్టం కట్టేందుకు యావత్ ప్రజానీకం సిద్ధంగా ఉన్నదని అన్నారు.

# కొనసాగిన తెదేపా నిరసనలు, దీక్షలు-కాగడాల ప్రదర్శన



మధిర,అక్టోబర్2(ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న నిరసనలు, దీక్షలు గాంధీజయంతిరోజైన సోమవారం కూడా కొనసాగాయి. ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం ఆధ్వర్యంలో తొలుత పార్టీకార్యాలయంలో మహాత్మాగాంధి జయంతిని నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షాశిబిరంలో దీక్షలను చేపట్టారు. సాయంత్రం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శనను నిర్వహించి నిరసనను వ్యక్తంచేసారు. ఈసందర్భంగా డా.వాసిరెడ్డి, ఖమ్మంపార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, రాష్ట్ర నాయకుడు చేకూరిశేఖర్‌బాబు మాట్లాడుతూ అక్రమకేసులతో అరెస్ట్‌చేసిన చంద్రబాబునాయుడును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు మండల బాద్యులు మార్నేడి వుల్లారావు, వేండే వల్లి రాణి, ఎం. స్వాతి, చెరుకూరికృష్ణారావు, కోనేరు రాణి, మేడావెంకటేశ్వరరావు, చెన్నంస్వామి తదితరులు దీక్షలు చేపట్టగా, వాసి రెడ్డి ప్రకాశరావు, గద్దల ప్రకాశరావు, ఈశ్వరర్‌రావు, తిమ్మినేని రామ రావు, లీలాప్రసాద్, వాసిరెడ్డిప్రసాద్, వనమా సత్యం, అనుమోలు సతీష్, యలమంచిలి శివ, న్యాయవాది నంబూరిజనార్ధన్‌రావు, నెల్లూరిరవి, జవ్వాజిరవి, కాకానిశ్రీనివాసరావు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా గాంధీజయంతి వేడుకలు

**-మహాత్మునికి నివాలులర్పించిన 'భట్టి'**



మధిర,అక్టోబర్2(ప్రభాతవార్త)

మహాత్మాగాంధి జయంతి వేడుకలను సోమవారం మధిరలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయపార్టీల కార్యాలయాలలో మహాత్ముని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధిర శాసనసభ్యుడు, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క మధిరలోని తన క్యాంపుకార్యాలయంలో గాంధిజయంతి సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారిని దేశం నుండి వెళ్ళగొట్టేందుకు ఆయన చేసిన శాంతియుత సత్యాగ్రహదీక్షలు, అహింసామార్గాలు ప్రపంచానికి స్పూర్తిగా నిలిచాయన్నారు. నేటియువత ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మొండితోకలత ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సిలార్‌సాహేబ్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, భరత్‌విద్యాసంస్థల్లో అధినేత శీలంవెంకటరెడ్డి, విద్యాలత, శ్రీనిధి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అనిల్‌నెహ్రూ, తాళ్ళూరిరమేష్, ఆర్యవైశ్యకళ్యాణమండపంలో అధ్యక్షుడు కురువెళ్ళకృష్ణ, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఎడిఇ అనూరాధ, మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, తెదేపా కార్యాలయంలో డా.వాసిరెడ్డిరామనాథం తదితరులు మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు. టియుడబ్ల్యూజె(ఐజెయు) జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని గాంధీజి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి వినతిపత్రాన్ని అందచేసారు.

### గాంధీజి శాంతి అహింస మార్గాలే మానవాళికి స్పూర్తి



మధిర,అక్టోబర్2(ప్రభాతవార్త)

మహాత్మగాందిఅనుసరించిన శాంతి అహింసామార్గాలే భవిష్యత్ మానవా ళికి స్పూర్తి గా మారాల్సి న అవసరం ఉన్నదని మధిర జూనియర్ సివిల్‌జడ్జి కె.కార్తీక్‌రెడ్డి అన్నారు. సోమవారం సబ్‌జైల్‌లో సబ్‌జైలర్ కుటుంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఖైదీల సంక్షేమదిన కార్యక్రమం లో మాట్లాడుతూ. దేశస్వాతంత్ర్యం కోసం అహింసామార్గాన్ని ఎంచుకుని గాంధీజీ జైలుజీవితాన్ని గడిపాడని, ఎందరో మహనీయుల త్యాగఫలమే మనం అనుభవిస్తున్న జీవనమన్నారు. ఖైదీలు సత్‌ప్రవర్తన ను అలవర్చుకుని సమాజంలో ఉన్నతంగా జీవించాలని సూచించారు. జిల్లా జైళ్ళశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మధిర తహశీల్దార్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి వెంకటేష్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

### మీడియారంగాన్ని పరిరక్షించాలి

**-'గాంధీ'విగ్రహానికి జర్నలిస్ట్‌ల వినతి**



మధిర,అక్టోబర్2(ప్రభాతవార్త)

ప్రజాస్వామ్యానికి మూలస్థంబంగా ఉన్న మీడియారంగాన్ని పరిరక్షించేలా కృషిచేసేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు జ్ఞానాన్ని ప్రసాదించాలని కోరుతూ మహాత్మాగాంధి విగ్రహానికి మధిర జర్నలిస్ట్‌లు సోమవారం వినతిపత్రాన్ని అందచేసారు. ఐజెయు దేశవ్యాప్త పిలుపులో బాగంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా సహాయకార్యదర్శి శ్రీరామోజయోగేష్, కార్యవర్గసభ్యుడు మక్కెన నాగేశ్వరరావు, నాళ్ళశ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, మువ్వా రామకృష్ణ, దుబాసిరాజేష్, సీతారాములు, వేములకొండ రాము, యడవల్లిశ్రీధర్, అరుణ్, మల్లిఖార్జున్, మోహన్‌రావు పాల్గొన్నారు.,

## ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపునకు చర్యలు



కామేపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2024-25వ సంవత్సరంకు సంబంధించిన పనుల గుర్తింపు, ప్రణాళిక, లేబర్ బడ్జెట్ తయారీ కొరకు సోమవారం నుండి ఈనెల 11 వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఎంపీవో జీవీఎస్ తెలిపారు.మొదటి గ్రామసభను అన్ని గ్రామ పంచాయితీలలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం 2023 ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31వరకు ఇచ్చిన టార్గెట్‌లో ఇప్పటివరకు చేసిన ప్రగతిని చేయవల్సిని ప్రగతిని తెలియజేశారు.మండలంలో మార్చి 31-2024 వరకు చేయవల్సిన పనిదినాలు 31,9206, ఇప్పటివరకు చేసిన పని దినాలు రూ. 1,69,730లు,రోజువారి చెల్లించిన కనీస వేతనం రూ.21,419లు, ఇప్పటివరకు కల్పించిన వేతనం రూ.3,63,55,000లు మెటీరియల్ పేమెంట్ రూ. 5,73,000లని తెలిపారు.అనంతరం బాసిత్‌నగర్‌లో మరుగుదొడ్డు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఎంపిపి బానోత్ సునీత,సర్పంచ్ దారావత్ బాలు నాయక్‌లతో కలసి వారి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్,గ్రామపెద్దలు బానోత్ రాందాస్ నాయక్,దారావత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



బోనకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త

మండలంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గోవిందాపురంలో సర్పంచ్‌ఉమ్మనేని బాబు గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. గాంధీజీ అడుగు జాడల్లో నేటి యువత నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మనేని బాబు కల్యాణ్, నాగేశ్వరరావు, సెక్రటరి వెంకట రమణ, ఎఎన్ఎం నవీనత, ఉమ్మనేని రవి, గ్రామ దీపిక ముత్తారపు కరుణ, ఇరుగు విముల, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ..

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బోనకల్‌లోని పాత పోలీసు స్టేషన్ సమీపంలో గల గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపిపి కంకణాల సౌభాగ్యం, ఆర్యవైశ్యసంఘం మండలాధ్యక్షులు చెడే వెంకటేశ్వర్లు, తెలుగు దేశం మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, వ్యాపారవేత్తలు, గుర్రం పూర్ణచందర్‌రావు, కటకం శ్రీనివాసరావు, రావినూతల ఎంపిటిసి కందిమళ్ల రాధ తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అహింసా మార్గం ద్వారా శాంతియుతంగా భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశనయ సంఘం సభ్యులు రంగా నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాస్, రాయపూడి శ్రీను, మిరియాల రవి, చెడే జనార్దన్, వెచ్చాశ్రీను, చెన్నా భాను, కలవల బాబు, పోపూరి శేషు తదితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారంటీలు వంద రోజుల్లోను అమలు: భట్టి



బోనకల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త

మండలంలోని కలకోట గ్రామంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో భట్టి మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తుందని, ప్రజల్లోకి ఈ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్‌కుమార్‌ర, మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, సర్పంచ్ యంగల దయామణి, రాపల్లి సర్పంచ్ మందడపు తిరుమలరావు, జానకి పురం సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉమ్మినేని రమేష్, ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్, మండలాధ్యక్షులు మారుపల్లి ప్రేమ్‌కుమార్, బిసి సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిల్లల మర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### జాగృతి జిల్లా కో కన్వీనర్‌గా యాదగిరి

భీమదేవరపల్లి అక్టోబర్ 02 ప్రభాతవార్త:

హనుమకొండ జిల్లా భారత జాగృతి కో కన్వీనర్‌గా భైరి యాదగిరి నియమితులయ్యారు. జిల్లా కన్వీనర్ మూల రాము ఆధ్వర్యంలో భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ భాస్కర్ చేతుల మీదుగా ముల్కనూర్ వాస్తవ్యులు భైరి యాదగిరి నియామక పత్రం అందుకున్నారు.




# ఘనంగా గాంధీ, శాస్త్రీజీల జయంతి

*పాల్వంచ, అక్టోబర్ 02, ప్రభాతవార్త*

మహాత్మా గాంధీజీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పట్టణంలో వారి విగ్రహాలకు డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆ మహానాయకుని సేవలు మరువలేనివని, ఆ నాయకుల అడుగు జాడల్లో మార్గదర్శంగా అందరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వ్యాపారులు, లవరావు, చారి, బండి అజయ్య, శివప్రసాద్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, కటారి చంద్రశేఖర్, నల్లమల్ల వేణు, రంగారావు, కందికొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో..:** జాతిపిత గాంధీజీ, జైజవాన్, జైకిసాన్ నినాద స్ఫూర్తి ప్రదాత లాల్ బహుదూర్ శాస్త్రిజిల జయంతి వేడుకలను వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ సోమవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ నాయకులు, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాశ్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ అంతర్జాతీయ అనుసంధాన కర్త తాటికొండ సురేష్ వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ సభ్యత్వం తీసుకున్నందుకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాశ్, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పెండ్యాల రోజాలక్ష్మి, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మల్లేష్, వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ జూలూరి మణి, జోన్ చైర్మన్ వంకధార ఇందిర, రేపాక పద్మజ, విశ్వాంబరి, పసుమర్తి నిర్మల, కొత్తగుండ్ల తేజ, ఆరేంజ్ మెడికల్ శ్రీనివాస్, పెండ్యాల సతీష్, రాయపూడి ప్రదీప్, ధార నర్సింహారావు, బ్యాంక్ చారి, టి.శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.



## గాంధీజి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి

*చుంచుపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త*




గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఎంపిపి బదావత్ శాంతి ఎన్‌కె.నగర్, విద్యానగర్ కాలనీ, రామాంజనేయ కాలని, నందా తండా, బాబు క్యాంపులో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఉద్దేశం, లక్ష్యం, ఉపాధి కల్పించే విధానం, ఈ పథకం ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మందా మంగమ్మ, ఎంపిఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భూమిక, వెంకటేశ్వర్లు, బాబురావు, జర్పుల రవి, ఆజ్మీర ఇందిర, అన్ని పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, విఓఎలు, ఐకెపిలు, పాలక మండలి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*జూలూరుపాడు, అక్టోబర్ 02, ప్రభాతవార్త*



తెలంగాణలో ఆదివాసీ తెగల విద్యార్థుల ఉన్నత విద్య కోసం ములుగు జిల్లాలో మేడారం సమ్మక్క, సారక్క పేరుమీద ట్రైబల్ యూనివర్శిటీ ఏర్పాటు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూ.900 కోట్లు కేటాయిస్తూ ప్రకటించారు. ఈ మేరకు మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ బిజేపి వైరా నియోజకవర్గ సభ్యులు తెల్ల నర్సింహారావు దొర ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూరం రమేష్, బచ్చల లక్ష్మయ్య, తెల్లం మహేష్, తెల్లం ప్రసాద్, వాకదాని వీరభద్రం, చింతల ప్రవీణ్, బచ్చల నర్సింహారావు, కత్రం రామయ్య, శ్రీకాంత్ పెంటిపోతిని రాకేష్, వెలగల వెంకటేశ్వర్లు, ముక్తి వెంకటేశ్వర్లు, తెల్లం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో గాంధీ జయంతి

*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

స్థానిక హౌసింగ్‌బోర్డులో ఉన్న సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అధ్యక్షతన గాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి పల్లెలు పట్టుగొమ్మలు కావున గాంధీజి కల ను మనం సహకారం చేయాలని ప్రతీ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. రైతులు ప్రతీ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, ఉపసర్పంచ్ ధర్మరాజుల శ్రీహరి, రైతులు చిట్లూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న ఈ పంచాయతీ టెక్నికల్ సిబ్బంది శాంతియుత ధర్నా

*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో 3వ రోజు శాంతియుత సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని అందించారు. గాంధీజి అవలంభించిన శాంతియుత మార్గంలో అవలంభిస్తున్నామని, తాము కోరిన డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వం త్వరితగతిన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విక్రం, అందరూ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

*పాల్వంచ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు చింతోజు బ్రహ్మారావు, జానీమియా, కన్నయ్య, కోటయ్య, శ్రీపాద వెంకటేశ్వర్లు, బీవీఆర్ మోహన్‌రావు, మోహన్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో గాంధీ జయంతి

*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పాల్వంచలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్వంచకు విచ్చేసిన ఆయన ఎమ్మెల్యే నివాసంలో జరిగిన గాంధీ జయంతిలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ ముందంజలో ఎడవల్లికృష్ణ

*పాల్వంచ రూరల్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



గడప గడపకు కాంగ్రెస్ ముందంజలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆరు గ్యారెంటీ కార్డులు ప్రతీ ఒక్కరికీ వర్తిస్తాయి, రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పాల్వంచ మండలంలోని మొండికట్ట గ్రామంలో ఆయన సోమవారం రాత్రి పర్యటించారు. మహాలక్ష్మీ పథకం కింద పేద మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5 లక్షలు సాయం, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, చేయూత పథకం ద్వారా నెలకు రూ.4 వేలు పింఛన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షల వరకు పెంపు, గృహలక్ష్మీ కింద ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుభరోసా ద్వారా రైతులు కౌలు రైతులకు ఏటా రూ.15 వేలు పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కట్టా సోమయ్య, చారీ, గుండా శ్రీనివాసరావు, వీరయ్యచౌదరిలు పాల్గొన్నారు.

## శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు

*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు మృతి చెందిన కానిస్టేబుల్ శ్రీదేవి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన శ్రీదేవి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె భరనత రామారావు (కానిస్టేబుల్), కుమారుడు హరిదీప్, కుమార్తె శ్రావ్యలను ఓదార్చి ప్రభుత్వంతో పాటు తాము కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చుంచుపల్లి ఎంపీపీ శాంతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, రజాక్, తొగరు రాజశేఖర్, భూపతి శ్రీనివాస్, పూర్ణ, కౌన్సిలర్లు సుజాత, నర్సింహారావు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బాపట్ల మురళి పాల్గొన్నారు.

# ఉచితంగా ఇచ్చే ఇళ్ల పట్టాలకు అనుచితంగా డబ్బులు వసూళ్లు

**- 75 గజాల స్థలాన్ని కూడా వదలని దళారులు**

**- నిజమైన లబ్దిదారులకు తీవ్ర అన్యాయం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:* వీకే 7 ఓసీ విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానం ఏదైతే ఉందో అది అక్రమార్కులకు వరంగా మారిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మాయాబజార్‌కు చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వం ఇవ్వాలనుకున్న 75 గజాల ఇళ్ల పట్టాలల్లో తమ పేరు లేదని ఆగ్రహంతో ఇద్దరు యువకులు శివ, బన్ను సెల్ టవర్ ఎక్కిన విషయాన్ని తెలుసుకున్న ఆయన సోమవారం హుటాహుటిన అక్కడికి వెళ్లారు. అనంతరం అక్కడి స్థానికులు, లబ్దిదారులతో కామేష్ మాట్లాడారు. వనమా నగర్, ఎస్ఆర్‌టీ, మాయాబజార్ ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన వారు 83 మంది ఉన్నారని, సింగరేణి అధికారులు ఒక జాబితా విడుదల చేశారని, తెల్లవారితే ఇళ్ల పట్టాలు ఇస్తునానరనే ప్రచారం జరుగుతున్న క్రమంలో ఒక్కసారిగా నిజమైన లబ్దిదారులకు అందులో చోటు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తి ఈ మొత్తం వ్యవహారాన్ని తనకు అనుకూలంగా మ లుచుకునేందుకు చూస్తున్నాడని ఆరోపించారు. ఈ క్రమంలోనే గతంలో ఉన్న లబ్దిదారుల పేర్ల స్థానంలో కొత్త వ్యక్తులు, యూనియన్ నాయకులు, సొంత ఇళ్లు ఉన్న వారి పేర్లు వచ్చి చేరాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై కలెక్టర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, వినయ్, నాని, బన్ను పాల్గొన్నారు.




## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

*జూలూరుపాడు, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గాంధీజి విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండ్యాల ప్రసాదరావు పూలమాల వేసి నివాళులర్పించారు. పాపకొల్లు పాఠశాలలోని గాంధీ విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కొదుమూరి కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తొండపు సుబ్బారావు, కోశాదికారి కొదుమూరి భాను ప్రకాష్, ఉడత పూర్ణచంద్రరావు, వేముల గురునాథం, వందనపు కమలాకర్‌రావు, ఉడత వెంకటేశ్వర్లు, పెండ్యాల నరేష్‌లు పాల్గొన్నారు.



## మహాత్ముని విగ్రహానికి వినతిపత్రంతో వినూత్న నిరసన

*ములకలపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :*



ఆశావర్కర్ల సమ్మెలో భాగంగా సోమవారం మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలో ఆశావర్కర్లు మహాత్మగాంధీ విగ్రహం వద్దకు వెళ్లి వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశావర్కర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం మండల కార్యదర్శి బుగ్గా వెంకటనర్సమ్మ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం ప్రగతి సాధిస్తుందని గాంధీ చెప్పారని, మహిళాసాధికారిత సాధించాలంటే మహిళలకు అన్నిరంగాల్లో అవకాశాలు కల్పించాలని, కానీ ఈనాడు పాలకవర్గాలు మహిళల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మహిళలను తక్కువగా చూస్తూ వివక్షత చూపుతున్నారన్నారు. స్కీం వర్కర్లుగా మహిళలే పనిచేస్తున్నారని, వారి వేతనాలు పెంచడం, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు నల్లి సుజాత, కొర్రి పద్మ, సీత, అంజమ్మ, అనసూర్య, ఇందిర, కాంతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని మార్గం ఆచరణీయం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:* జాతిపిత మహాత్మ గాంధీ చూపించిన మార్గం ఆచరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం గ్రంథాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీ చూపించిన అహింస సిద్దాంతం సదా ఆచరణీయమని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం గాంధీజి సిద్దాంతాలను అనుసరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు మణిమృదుల, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.



## తెలంగాణ అభివృద్ధి బీజేపీకే సాధ్యం

**- ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. పాలమూరు బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ... పసుపు బోర్డు, జాతీయ గిరిజన యూనివర్సిటీ ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బీజేపీ జిల్లా ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిరంకుశ, ప్రజాస్వామికంగా పరిపాలన సాగిస్తోందని, తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనలో విసికి వేశారనరి, ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాసరావు, భూక్యా రాజేష్ నాయక్, జల్లారపు శ్రీనివాస్, కటికల రంజిత్, సాయిరాం, విజయ్, భీముడు, కుమార్, రాహుల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో స్కీం వర్కర్లకు అడుగడుగునా అన్యాయం

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



స్వరాష్ట్ర పగ్గాలు చేపట్టిన కేసీఆర్ పాలనలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు అడుగడుగునా అన్యాయానికి గురవుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారానికి సీనకం వర్కర్లను వినియోగించుకుంటున్నారే తప్ప వారికి చట్టపరమైన హక్కులు, కనీస వేతనాలు అమలు చేయడం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పనిభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, చట్టబద్ద హక్కులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గోనె సురేష్, ఇన్సాఫ్ నాయకులు నయీం ఖురేషి, ర్యాంజంఖాన్, అంగన్‌వాడీ, మిడ్డేమిల్స్ అసోసియేషన్ల నాయకులు గోనె మణి, సత్తెనపల్లి విజయలక్ష్మి, మంగ, ప్రభావతి, లక్ష్మీ, రాధ, సరోజ, రూప, సరోజిని, ప్రమీల, సుశీల, శ్రీదేవి పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో గాంధీ జయంతి


*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ కార్యాలయంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిని నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులిర్పంచారు. గాంధీ బారిస్టర్ చదువుకోవడం కోసమని సౌత్ ఆఫ్రికా వెళ్లి అక్కడి నల్లవారిపై తెల్లవారు చేస్తున్న అరాచకాలు, దోపిడీని చూసి చలించిపోయి తిరుగుబాబు చేసి అక్కడే కాకుండా భారతదేశంలో తెల్లవారి నుంచి విముక్తి కోసం, మహిళల అభ్యున్నతికి, కులవివక్షకు వ్యతిరేకంగా మధ్యపాన నిషేదం, గ్రామ స్వరాజ్యం, దేశ స్వతంత్ర్య కోసం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ అనేక ఉద్యమాలు చేసి జేలు జీవితం అనుభవించారని గుర్తు చేశారు. అలాంటిమహనీయుల ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిబ్బంది రాజేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తొగరు రాజశేఖర్, దిడ్డి రామన్‌లు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘనంగా నివాళులర్పించిన రంగాకిరణ్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూ డెం సూపర్ బజార్ సెంటర్‌లో ఉన్న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీ రంగాకిరణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి చేసిన మహాత్ముని సేవలు కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భారతీయులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ముఖ్యమైన భూమికను పోషించారని అన్నారు. చింతలచెర్వు శ్రీనివాసరావు, రాజేష్ నాయక్, కటికాల రంజిత్, సాయి రాం, భీముడు, విజయ్, బోడియా,. కుమార్, రాహుల్ పాల్గొన్నారు.

# నాణ్యతకు తిలోదకాలు..

**- శిధిలావస్థలో ఉన్న వంతెనపైనే రోడ్డు నిర్మాణం**
**- తూతూ మంత్రంగా పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్**
**- భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డు**
**- చోద్యం చూస్తున్న అధికారులు**





**పాల్వంచ రూరల్, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేపట్టే పనుల టెండర్లు దక్కించుకునే కాంట్రాక్టర్లు భారీగానే దండుకుంటున్నట్లు ఈ సంఘటన చూసిన వారంతా చెప్పక తప్పదం లేదు. అసలు ప్రభుత్వ అభివృద్ధి పనులు చేజిక్కించుకున్న వారు ఆ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పూర్తి చేసినా కానీ అధికారులు బిల్లులపై సంతకాలు చేయడంతో రూపాయి ఖర్చు కావాల్సి న పనిని పావలాలోపే ఖర్చు చేసి మిగిలిన ముప్పావలా తమ జేబుల్లో వేసుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనమే ఈ సంఘటన. ఎందుకంటే రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేసి రెండు కల్వర్టులు కట్టాలని చెప్పినా కానీ ఏకంగా కాంట్రాక్టర్ పాత కల్వర్టులపైనే రోడ్డును వేసేసి చేతులు దులుపుకున్నాడు. వెరసీ ఇటీవల కురిసిన వర్షాలకు వచ్చిన వరదలతో రోడ్డు మధ్యలో పెద్ద రంధ్రం ఏర్పడింది. ఇది చూసిన వారంతా అరెరె... ఇది కొత్త రోడ్డు కదా... అప్పుడే రంధ్రం పడటం ఏంటని ముక్కున వేలేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని పునుకుల నుంచి పాయకారియానంబైలు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కేటీపీఎస్ వారి సీఎస్ఆర్ పాలసీ నిధుల నుంచి రూ.45 లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు చేశారు. ఇందులో భాగంగా శిధిలావస్థలో ఉన్న కల్వర్టులు వాటిని గ్రహించి అధికారుల సూచన మేరకు రెండు కల్వర్టులు నిర్మించాలని వర్కు ఆర్డర్ ఇచ్చారు. ఇదిలా ఉండగా సదరు కాంట్రాక్టర్ మాత్రం రోడ్డు నిర్మాణం చేసి కల్వర్టులు నిర్మించకుండా వదిలేశారు. ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు బ్రిడ్జి మూలాలు కొట్టుకుపోయి బ్రిడ్జిపై పెదనద రంధ్రం కూడా పడి ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిని సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ రోడ్డు పనులు ఎనిమిది నెలలు గడిచినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారని గ్రామస్తులు అంటున్నారు.

**- చోద్యం చూస్తున్న అధికారులు...**

రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో అధికారులు ఎటెల్లిపోయినట్లు... అసలు అధికారులు ఉన్నారా..? లేరా..? ఉంటే పనులు జరుగుతున్న సమయంలో ఎందుకు దగ్గరుండి పనులు చేయించలేదు... పాత వంతెనలపైనే రోడ్డు వేస్తుంటే అధికారులు మొద్దునిద్రలో ఉన్నారా.. లేక అధికారులకు ముడుపులు ఇవ్వడంతో వారు కూడా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించి ఉంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే ఆ మార్గంలో ఉన్న రెండు పాత కల్వర్టులు నిర్మాణం చేయాలని చెప్పినా సదరు కాంట్రాక్టర్ పట్టించుకోకుండా రోడ్డు వేసేశాడు. అయితే పనులు పూర్తి అయిన తర్వాత బిల్లులు చేయాల్సి న అధికారులు అసలు రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించి వేశారా లేదా అని కూడా క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా బిల్లులు చేసి ఉంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది కేవలం కాంట్రాక్టర్ తప్పిదం మాత్రమే కాదని, అధికారులకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉందని, అసలు ఎవరైనా రోడ్డును చూస్తారు కానీ కల్వర్టును ఎవరు చూస్తారనుకున్నారో ఏమో కానీ భారీ వరదలకు రోడ్డు మధ్యలో రంధ్రం ఏర్పడటంతో అసలు విషయం బయటపడింది. జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో



పాటు సదరు కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## - తూతూమంత్రంగా రోడ్డు వేశారు : కోరెం వంశీ, స్థానికుడు



పునుకుల నుంచి పాయకారి యానంబైలు గ్రామం వరకు వేసిన బీటీ రోడ్డు పనులు తూతూ మంత్రంగానే వేశా రు. రోడ్డు పనుల్లో కాం ట్రాక్టర్ నాణ్యత పాటించలేదు. అధికారులు కూడా పనులను పరిశీలించలేదు. దీంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా సాగింది. అందుకే రోడ్డు మధ్యలో రంధ్రం ఏర్పడింది. ప్రమాద భరితంగా ఉంది. అయితే ఇంత జరుగుతున్నా కానీ అధికారులు ఇప్పటికైనా వచ్చి చూసిన పాపాన పోలేదు. ప్రమాదశాత్తు వాహనాలు అందులో పడితే ప్రాణాపాయం జరిగే అవకాశాలు కూడా లేకపో లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

## చర్యలు తీసుకోవాలి : శెట్టిపల్లి జీవన్, స్థానికుడు



మా గ్రామాల కోసం ఏర్పాటు చేసిన బీటీ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. నాసిరకంగా రోడ్డును వేశారు. రెండు కల్వర్టులు కొత్తవి నిర్మించాల్సి ఉన్నా కానీ పాత కల్వర్టులపైనే రోడ్డును వేసేసి చేతులు దులుపుకున్నాడు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలతో రోడ్డు మధ్యలో పెద్ద రంధ్రం ఏర్పడింది. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## మహాత్మునికి నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ, ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహనీయుడిని స్మరించుకుంటూ ఖమ్మం నగరం త్రీ టౌన్ గాంధీ చౌక్ సెంటర్లో గల ఆయన విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, ఆర్డీఓ గణేష్, నాయకులు తోట రామారావు, కొత్త వెంకటేశ్వరులన, షకీన, గార్లపాటి సంతోష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వనమాతో సమీక్షించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:**

రాజ్యసభ సభ్యుడు, బీఆర్ఎస్ కొత్తగూడె ంనియోజకవర్గ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి త్వరలో రానున్న ఎన్నికలు, తక్షణ కర్తవ్యం, ప్రచారం, తీరుతెన్నుల గురించి సమీక్షించారు. ఎంపీ రవిచంద్ర సోమవారం పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైతుబంధు సమితి నియోజకవర్గ అధ్యక్షుడు కిలారు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఏ రజాక్, తొగరు రాజశేఖర్ తదితరులతో కలిసి సుమారు 4 గంటల పాటు సమీక్షించారు. త్వరలో రానున్న ఎన్నికలపై చరినచంచారు. ఎన్నికల షెడ్యూల్ నాలుగైదు రోజుల్లో రానున్నందున ప్రజా ప్రతినిధులు, పార్టీకి చెందిన చిన్నా పెద్ద అందరినీ కలుపుకొని ప్రచారాన్ని మరింత ముమ్మరం చేద్దామని నిర్ణయం తీసుకున్నారు.

## అర్హులైన నిర్వాసితులకు అన్యాయం చేయొద్దు

**కొత్తగూడెం, అక్టోబర్ 2 - ప్రభాతవార్త:**



అర్హులైన నిర్వాసితులకు అన్యాయం చేయొద్దని, ఇంటి స్థలం మంజూరు కానీ నిర్వాసితుల ఆత్మహత్య యత్నాలపై అధికారులు సమాధానం చెప్పాలని, ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఎస్ఆర్‌టీ నగర్, మాయాబజార్, రైల్వే, వనమా నగర్‌లో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఇంటి స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్థలాల మంజూరు జాబితాలో తమ పేర్లు లేవని మనస్థాపంతో పలువురు సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యా యత్నం చేయడంపై సాబీర్‌పాషా స్పందిస్తూ పూర్తిస్థాయిలో నిర్వాసితులకు సనథల్లాలు కేటాయించలేదని, దీంతో అర్హులైన నిర్వాసితులు ఆందోళన గురవుతున్నారని అన్నారు. అధికార యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరోసారి నిష్పక్షపాతంగా సర్వే చేయించి ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 02 :**

తెలంగాణా కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ యువజన నాయకుడు పారా సాయిఉదయ్‌కిరణ్ తోపాటు సుమారు 200మంది యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సాయిఉదయ్‌కిరణ్‌తో పాటు అతని అనుచరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా యువకులందరూ పనిచేయాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంచేపట్టిన అనతి కాలంలోనే బ్యాక్‌లాగ్ పోస్టులన్ని భర్తీచేసి ప్రతి నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటిని పార్టీ అభిమానులు నాయకులు భారీగజమాలతో సత్కరించారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

**- సొంతింటి కల గృహలక్ష్మి పథకం**
**- పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం**
**- సింహభాగం నిధులన్నీ ఖర్చు**
**- రఘునాథపాలెం సభలో మంత్రి పువ్వాడ అజయ్**



**రఘునాథపాలెం అక్టోబర్ 02, ప్రభాతవార్త**

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. సోమవారం రాత్రి రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గృహలక్ష్మి పథకం ద్వారా లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా గుర్తించిన అన్ని గ్రామాలలోను వారికి మహిళల పేరుతో వాటిని అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఇంత అభివృద్ధి చేసిన తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు కొనసాగాలంటే కేసిఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ఖమ్మం నియోజకవర్గానికి తొమ్మిదిన్నర ఏళ్లలో విడుదలైన నిధుల్లో సింహభాగాన్ని కేటాయించడం వల్ల సుమారు 350కోట్లు అన్ని రంగాల్లో ఖర్చు పెట్టామన్నారు. రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలో రూ.106కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ. 80.50లక్షలతో ఎన్ఆర్ఇజియస్ నిధులతో 24 సిసి రోడ్లు యస్‌డియఫ్ నిధులు రు.10లక్షలతో మరోరెండు రహదారులు జిపి నిధులు 7లక్షలతో ఓపెన్ జిమ్ రు.5లక్షలతో హరితహారం నర్సరీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా నాబార్డు నిధులతో నిర్మించిన సొసైటీ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రికి భారీ ర్యాలీ నిర్వహించి కోలాట నృత్యాలతో స్వాగతించారు. ఈ సభలో సర్పంచ్ గుడిపుడి శారద ఎంపిపి గౌరి జడ్‌పిటిసి ప్రియాంక, సొసైటీ అధ్యక్షులు తాతా రఘురామ్ సిఇవో మద్దినేని వెంకటేశ్వర్లు,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, డిసివో ఎ.విజయకుమారి, డిసిసిబి సిఇవో అట్లూరి వీరబాబు, మండల పార్టీ ప్రముఖులు మద్దినేని వెంకటరమణ, గుడిపుడి రామారావు, బాణోతు రామకోటి, బాణోతు బాలునాయక్, వీరునాయక్ మండలంలోని





సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన 50 కుటుంబాలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం కార్పొరేషన్ 28వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పువ్వాడ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో తురక వెంక న్న, శాగ బగ్గలయ్య, చెరుకుపల్లి రాంబాబు, జీ.నాగే శ్వరరావు, పత్తికొండ వెంకటేశ్వర్లు, జి.పుల్లారావు, పాముల కృష్ణమూర్తి, చౌడబోయిన రాందాసు, మదాసి జనార్ధన్, తాటికొండ మోహన్‌రావు, పొడకంటి వేణు, పిల్లలమర్రి తిరుపతయ్య, బంగారు సత్యనారాయణ, సంకీసుల వెంకటేశ్వర్లు, వెంకట రమణ, చెరుకూరి సుధాకర్, కోటిబోయిన పర్వతాలు, కళ్లెం సత్తిరెడ్డి, ఆలేటి రాము, బ్రహ్మం, నల్లబెల్లి సోమశేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, రామారావు తది తరులు ఉన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి గడపకు తెలిసేలా వివరించి ఓటు అభ్యర్థించి పార్టీని అఖండ మెజార్టీతో గెలిచేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న, విద్యుత్ డివిజన్ అధ్యక్షుడు పత్తికొండ శ్రీనివాసులు, కొప్పెరా నర్సింహారావు, దడాల రఘు, సుంకర సతీష్, లింగయ్య, బాసిపొంగు వెంకటేశ్వరరావు,రవి పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా నాకు మద్దతు ప్రకటించిన అందరికీ ధన్యవాదాలు



**-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.13లోని సెంటూరీ స్కూల్ వద్ద సోమవారం టీవీఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా నాకు మద్దతు ప్రకటించిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. ఖమ్మంకు తీసుకొచ్చిన నిధులన్నిటిని ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి వినియోగించుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఒక్కసారి కేటీఆర్‌ని తీసుకొచ్చి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మరుసటి సంవత్సరం ప్రారంభోత్సవాలు చేస్తున్నామని అన్నారు. ఇలా గడిచిన ఏడు ఏళ్లు వరుసగా ప్రతి సంవత్సరం కేటీఆర్ చేతుల మీదుగా పనులు ప్రారంభించామని, మొన్న కేటీఆర్ రూ.1390 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ప్రజలు అభివృద్ధి పట్ల ఎంతో అవగాహనతో ఉన్నారని అన్నారు. ఇదే ఒరవడి కొనసాగాలంటే మళ్ళీ మనం బీఆర్ఎస్ ప్రభుత్వ ంను గెలిపించుకోవాలని, ఇంకా చేయాల్సిన అభివృద్ధి ఉందని, నా ఆలోచన నాకు ఉందని, ఇక్కడే పుట్టిన బిడ్డగా చెప్తున్నా, నేను ఖమ్మం భుమిపుత్రుడను, ఇక్కడు చదువుకున్నా, ఇక్కడే కళాశాల, ఆసుపత్రి పెట్టిన, మా నాన్న ఇక్కడ ఎమ్మెల్యేగ పనిచేసినా ఓడినా ఇక్కడే ఉన్నాం, పక్క చూపులు చూడలే, నేను ఇక్కడు ఉంట, వేరే వాళ్లు వస్తారు ఇక్కడ పోటీ చేస్తారు, సాయంత్రం కాగానే వాళ్ళ ఊరికి వెళ్లిపోతారు, ఇక్కడ ఉండరు, ప్రజలు ఇది గమనించాలని, అందుకే ఇక్కడ నన్ను, అక్కడ కేసీఆర్‌ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, గరికపాటి వెంకటేశ్వర్‌రావు, వల్లభనేని రామారావు, డాక్టర్ జానకిరామయ్య, ఏపూరి మురళీ, విద్యా సాగర్, శేషగిరి, పంది మల్లయ్య, ఏపూరి ఉషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి

**- డిసిసి కార్యాలయంలో హాజరైన నేతలు**

**ప్రభాతవార్త ఖమ్మం, అక్టోబర్ 02 :**

జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు సోమవారం డిసిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలు మాట్లాడుతూ దేశంకోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. డిసిసి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామగ్రామాన మండలాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో కూడా గాంధీజయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మహ్మద్‌జావీద్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్‌హుస్సేన్ సీనియర్ నాయకులు పార్టీ అనుబంధ సంఘాల బాద్యులు కొత్త సీతారాములు, పల్లెబోయిన చంద్రంయాదవ్, కార్పొరేటర్లు దుద్దుకూరి శ్రీనివాసరావు, చోటేబాబా తదితరులు పాల్గొన్నారు.

# శాంతి, అహింసా మార్గాన్ని చూపించిన దార్శనికుడు గాంధీ

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**-నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**




ప్రపంచానికి శాంతి, అహింసా మార్గాన్ని చూపించిన దార్శనికుడు జాతిపిత మహాత్మా గాంధీ అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ కొనియాడారు. గాంధీ జయంతిని పురసన్కరించుకుని నగరంలో గాంధీ చౌక్‌లో గల గాంధీ విగ్రహానికకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రజలకు శాంతియుత మార్గంలో స్వేచ్ఛా స్వాతంత్రాలను ప్రసాదించిన మహనీయుడు బాపూజీ అని అన్నారు. మహాత్ముడి విలువలు, సిద్ధాంతాలతోనే కాంగ్రెస్ పార్టీ నేటికి ముందుకు సాగుతోంది అన్నారు. భారతీయులందరూ గర్వించదగ్గ నేత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలు మరువలేని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదర్ శాస్త్రి జీవిత స్ఫూర్తిని, ఆకాంక్షలను ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, జిల్లా సెక్రటరీ రాపర్తి ప్రసాద్, సౌత్ జోన్ అధ్యక్షుడు నరహరి లక్ష్మరెడ్డి, స్పోర్ట్స్ పర్సన్ జడపట్ల స్వామి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ ఉప్పారపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :* మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బూర్గంపాడు మండలం మోరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 100 కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలు చేరారు. అందరికి ప్రభుత్వ విప్ రేగా గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ



పథకాలు పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై అన్ని పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి క్యూ కడుతున్నారని పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం అని అన్నారు. బూర్గంపాడు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



జాతిపిత మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహాత్ముడి ఆశయాలు భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తొలుత మహాత్ముడి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మణుగూరు, బూర్గంపాడు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు

*అశ్వాపురం,అక్టోబర్02,ప్రభాతవార్త.*



మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం 1986-87వ దవతరగతి పూర్వవిద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వున్న గాంధీ విగ్రహానికి శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు దోసపాటి పిచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా,అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపితను కొనియాడారు. కొర్లకుంట రాంబాబు, ఒరుగంటి రమేష్,మల్లాది శ్రీనివాసరావు,కొర్లకుంట చిన్న వెంకటేశ్వర్లరావు, బెజ్జంకి గోవిందమ్మ,జక్కంపూడి కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేయాలి

**-మణుగూరు మండలంలో గాంధీ జయంతి వేడుకలు**

**-మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :* మణుగూరు మండలంలో జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ



ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు తన క్యాంపు కార్యాలయంతోపాటు గాంధీ బొమ్మ సెంటర్లో జయంతి వేడుకలు నిర్వహించి ఆసుపత్రిలో పండ్లు, రొట్టెలు అందజేశారు. మణుగూరు బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్న మహాత్మగాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు కోర్టులో గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా మహాత్ముడి చిత్రపటానికి మణుగూరు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజయంతి సందర్భంగా మహిళలకు క్రీడాపోటీలు

*అశ్వాపురం,అక్టోబర్02,ప్రభాతవార్త.* జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి ఉత్సవాలను సోమవారం మల్లెలమడుగు పంచాయతీలో సర్పంచ్ కోడి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం అందించిన జాతిపిత దేశభక్తిని కొనియాడారు. అనంతరం మహిళలకు స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. స్కిప్పింగ్‌లో ప్రథమబహుమతి ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృత,ద్వితీయ బహుమతి సోలిపురపు గీత సాధించారు. మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ బహుమతి ఫీల్డ్ అసిస్టెంట్ వేల్పుల అమృత,ద్వితీయ బహుమతి సర్పంచ్ కోడి కృష్ణవేణి



సాధించారు. విజేతలకు సర్పంచ్ కోడి కృష్ణవేణి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు గొడ్డుగొర్ల వెంకన్న,బేతం రమణమ్మ,కడారి దుర్గ,మాజీ ఉపసర్పంచ్ కమటం వెంకన్న, గ్రామపెద్దలు కొండా తిరుపతయ్య, తాటిపాముల ఐలయ్య, పంచాయతీ గుమస్తా యెడెల్లి శ్రీను,సిబ్బంది వెంకన్న,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలి

**-మణుగూరు మండల సీపీఐ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



మండలంలోని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇల్లు అందజేయాలని సీపీఐ మండల, జిల్లా నాయకులు మున్నా లక్ష్మీ కుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లు అన్నారు. సోమవారం వారు మండలంలోని వాగు మల్లారం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్లు వెంటనే ఇవ్వాలని అన్నారు. కణితి సత్యనారాయణ, కణితి వీరయ్య, కన్నబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:* జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కరకగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్, టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకునడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాదించాలన్నారు. బఫీరుద్దిన్, మిట్టపల్లి నితిన్, మదార్, సాహెబ్, తధితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాకు తేనీటి విందు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు సోమవారం మణుగూరు మండల కేంద్రంలోని సమితి సింగారం నందు సీనియర్ రిపోర్టర్ మయ్య శ్రీనివాసరావు నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా కాంతారావును మయ్య శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, సర్పంచ్ బచ్చల భారతి, ఎంపీటీసీ సభ్యులు రమ్య, కోటేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, యూసఫ్ షరీఫ్, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, తుంగల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ఫైర్ అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 2 :* మణుగూరు మండల కేంద్రంలో సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఫైర్ స్టేషన్ ఇంచార్జి ఆఫీసర్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5న పినపాక మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ :**మణుగూరు మండలానికి చెందిన ఎస్‌కే నఫీజ్‌పాషకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.60 వేలు



విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాలలో అభివృద్ది పనులు పరిశీలన** :మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సోమవారం పరిశీలించారు. కళాశాల సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి,అహింసలకు ప్రతిరూపం గాంధీజీ :ఎమ్మెల్యే హరిప్రియ





ఇల్లందు,అర్బన్ అక్టోబర్02, (ప్రభాతవార్త): అహింస, శాంతి, ప్రేమలకు గాంధీజీ నిలువెత్తు నిదర్శనమని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు.సోమవారం గాంధీజయంతి సందర్భగ ఆమె క్యాంపుకార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళిలర్పించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ,దేశ స్వాతంత్ర ఉద్యమాన్ని శాంతి యుతంగాపోరాడి సాధించుకున్న ఘనుడు గాంధీ అన్నారు.అయన చూపిన మార్గంలో నేటితరం నడవాల్సి న అవసరం ఉందన్నారు.ఇదిఇలా ఉండగ ఇదే రోజు జన్మించినమరో గొప్ప నాయకుడు ఆదర్శవంతుడు,జై జవాన్,జై కిసాన్ అనే నినాదాన్ని దేశం మొత్త పలికేల,దేశం ఉన్నంతవరకు వినిపించే నినాదాన్ని చాటిని మహానాయకుడైన లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతిని సైతం ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటానికి సైతం పూలమాల వేసి నివాలిర్పించారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య జెకే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో గాంధీ,లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగ దేశ స్వాతంత్ర కోసం పోరాటం చేసిన మహనాయకుడు గాంధీ అయితే రైతాంగ,సైనికులు బాగుంటేనే దేశంబాగుంటుందని చాటి చెప్పి మరో మహనేతం శాస్త్రీ అన్నారు.వీరి చూపిన మార్గంలో నేటి నాయకులు నడుచుకోవాల్సి న అవసరం ఉందన్నారు.ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధుల పాల్గొన్నారు.

## జర్నలిస్టుల డిమాండ్లను పార్లమెంటులో వినిపిస్తా: ఎంపి నామ

వైరా,అక్టోబర్02,(ప్రభాతవార్త): జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె, ఐజెయు ద్వారా చేసిన డిమాండ్లను పార్లమెంటులో వినిపిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జర్నలిస్టుల రక్షణ, మీడియా జాతీయ కమీషనర్ ఏర్పాటు, జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాస్‌ల జారి, అర్హులందరికీ ఇళ్ళ స్థలాల కేటాయింపు తదితర డిమాండ్లతో వైరాలో ఆ సంఘం గాంధి విగ్రహానికి డిమాండ్లతో వినతిపత్రాన్ని సమర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములునాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

### గాంధిజి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మదన్‌లాల్

వైరా,అక్టోబర్02,(ప్రభాతవార్త): నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ గాంధిచౌక్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మదన్‌లాల్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురు చేరిక

వైరా,అక్టోబర్02,(ప్రభాతవార్త): వై గొల్లెనపాడు గ్రామానికి చెందిన 12 కుటుంబాలు బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో ఎంపి నామ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపి నామ నాగేశ్వరరావు కంచర్ల బాలకృష్ణ, కంచర్ల రాబాబు, కంచర్ల వెంకటకృష్ణ, కంచర్ల దేవిడ్, కంచర్ల ప్రభాకర్, కంచర్ల శ్రీను, పెద్దపోగు నాగసైదులు, పెద్దపోగు మస్తాన్, పెద్దపోగు పుల్లయ్య, పెద్దపోగు చిన్న సైదులు, పెద్దపోగు గోపిలకు బిఆర్ఎస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం:సూరంపల్లి

కొణిజర్ల,అక్టోబర్02,(ప్రభాతవార్త): రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో,రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు పేర్కొన్నారు. సోమవారం గాంధి విగ్రహానికి రామారావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంఉ నాయకులు కోసూరి శ్రీను, గడల నరేందర్, నాయుడు, పాపగంటి చిన్నబాబు, రంజిత్, రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

### భారత వ్యవసాయ యుగకర్త డాక్టర్ ఎంఎస్

కొణిజర్ల,అక్టోబర్02,(ప్రభాతవార్త): భారత వ్యవసాయ యుగకర్త డాక్టర్ ఎంఎస్.స్వామినాధన్ అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కారనయదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం సింగరాయపాలెంలో హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాధన్ సంస్మరణ సభజరిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని కృష్ణార్జున్‌రావు చింతనిప్పు చలపతిరావు తాళ్ళపల్లి కృష్ణ, సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, మాజీ సర్పంచ్ సంక్రాంతి చంద్రశేఖర్, పురుషోత్తం, అనుమోలు వెంకటేశ్వరరావు, సుధాకర్, నర్సింహారావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీచిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లందు,అర్బన్,అక్టోబర్2, (ప్రభాతవార్త): ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న గిరిజన యూనివర్శిటీ కలను నేరవేర్చిన ప్రధాని మోదీకి బిజేపి నాయకత్వం అధ్వర్యంలో సోమవారం పాలాభిషేకంచేశారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే ఏకేక పార్టీ బిజేపి అన్నారు.జాతీయస్థాయి సంస్థలనుతెలంగాణ రాష్ట్రంతో ఏర్పాటు చేయటం తెలంగాణ ప్రజలు గర్వించదగ్గ విషయం అన్నారు.తెలంగాణలో బిజేపికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటేఏమిటో చూపిస్తామన్నారు.ఈ కార్యాక్రమంలో బిజేపి నాయకులు నాళ్ళ సోమసుందర్,గోపికృష్ణ, మురళీకృష్ణ, రజింత్, సీతారాములు, రాజు, సతీష్, సాగర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గుండాల, అక్టోబరు 2 (ప్రభాతవార్త): ఇల్లెందు నుండి మామకన్ను సబ్‌స్టేషన్ వరకు 33కేవి విద్యుత్ లైన్ మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఎఈ రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండాల, ఆళ్ళపల్లి మండలాలల్లో ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు. వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

### సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి



గుండాల, అక్టోబరు 2 (ప్రభాతవార్త): ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని ఇచ్చి నిరసన వ్యక్తం చేసారు. గత 22 రోజులుగా అంగన్వాడీలు, 8 రోజులుగా ఆశాలు, 5 రోజులుగా మధ్యాహ్న భోజన వర్కర్లు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని ఇచ్చి నిరసన వ్యక్తం చేసారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాయం సారమ్మ, పద్మ, ధనమ్మ, పూలమ్మ, వెంకటమ్మ, వజ్జ సుశీల, రాజేశ్వరి, వినోద, ఎండి నజ్మా, లక్ష్మి, సమ్మక్క, జయ తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ దీక్ష



ఇల్లందు,అర్బన్,అక్టోబం02, (ప్రభాతవార్త): చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం గాంధీజయంతిని పురస్కరించుకోని టీడీపీ నియోజకవర్గకోఆర్డినేటర్ ముద్రగడ వంశీ అధ్వర్యంలో జగదాంబ సెంటర్ వద్దఒక్క రోజు దీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజునాయక్ మాట్లాడుతూ,నీతి నిజాయితికి నిదర్శనంగా ఉండే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టు చేయటం రాజకీయ కుట్రే అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అరాచక పాలనసాగిస్తున్నడాని దీన్ని అడ్డుకుంటేవారిని,ప్రశ్నించేవారి పై తప్పుడు కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నడన్నారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లుదోచుకున్న జగన్ అక్రమ సంపాదనతో గెలుపొంది నేడు ఇతరులను అవినీతి పరులంటు తప్పుడు కేసులు పెడుతున్నట్లు ఆరోపించారు.శాంతికి,నీతికి,నిజాయితికిమారుపేరుగా ప్రతి రూపంగా ఉండే గాంధీని స్ఫూర్తిగా తీసుకోని అయన జయంతి రోజు ఈ నిరసన దీక్ష చేయటం జరిగిందన్నారు.ఇప్పటికైన ఏపీ ప్రభుత్వంకళ్ళు తెరిచి చంద్రబాబుపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యాక్రమంలో టీడీపీ నాయకులు రాజేందర్,కోటేశ్వరరావు, శ్యామ్‌తివారీ,గోపాలకృష్ణ,సల్మాన్‌రాజ్,వెంకటేశ్వర్లు,శ్రీహరి,నవీన్,రాందాస్ ,రాజు,వినీత్,బాబు,హైమద్ తదితరులు పాల్గొన్నారు

## కంపెనీ స్థాయి క్రీడలును ఘనంగా నిర్వహిస్తాం : జీఎం

ఇల్లందు,అర్బన్,అక్టోబర్02 (ప్రభాతవార్త):



24ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో జేకే సీఈఆర్ క్లబ్ నందు ఈ నెల 4,5 తేదీల్లో కంపెని స్థాయి క్రీడలనునిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ,వెయిట్‌లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్, బాటీబిల్డింగ్, టోర్నమెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు.పోటీలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రీడల్లోగెలుపొంది,చక్కని ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కోల్ ఇండియాకు పంపించనున్నట్లు తెలిపారు.ఈ క్రీడలకు ,క్రీడాకారులకు అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలని నిర్వహకులను జీఎం ఆదేశించారు.

## రెండో వార్డులో గాంధీజయంతి

ఇల్లందు,అర్బన్,అక్టోబర్2, (ప్రభాతవార్త):



గాంధీజయంతి సందర్భంగ మున్సి పల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో అయన జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగ గాంధి చిత్రపటానికి నివాళిలర్పించారు.ఇదిలా ఉండగాపట్టణంలోని రెండోవ వార్డులో గాంధీజయంతి వేడుకలను స్థానిక వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగాల ప్రాంతంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.అనంతరం అమె మాట్లాడుతూ,దేశ స్వాతంత్రం కోసం గాంధీ చేసినపోరాటం ప్రతిమను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా రంజిత్

కొణిజర్ల,అక్టోబర్02,(ప్రభాతవార్త):

మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఊటుకూరు రంజిత్‌ను నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎల్‌డిఎం నాయకులు సూరంపల్లి రామారావు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. రంజిత్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, గుమ్మా రోశయ్య, పావగంటి చిన్నబాబు, నరేంద్రనాయుడు, కటుకూరి నర్సింహారావు, పడిమల నరేష్, కావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకరమైన పోస్టులు పెడితే చర్యలు: ఎస్పై

సోషల్ మీడియా వేదికగా ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే సంబంధిత గ్రూప్ అడ్మిషన్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై జె.శంకర్‌రావు ఒ ప్రకటనలో తెలిపారు. వివిధ సోషల్ మీడియా గ్రూపుల అడ్మిషన్‌లు బాధ్యత తీసుకొని అటువంటి వారి పట్ల జాగ్రత్త వహించి సోషల్ మీఁయా అంటే ఒక విలువైన సందేశాన్ని ప్రజలకు అందించే విధంగా వినియోగించుకోవాలని తెలిపారు.

## మహాత్ముని జీవితం ప్రపంచానికే ఆదర్శం

కొత్తగూడెం టౌన్ , అక్టోబర్ 02, ప్రభాతవార్త

అహింసా మార్గాన్ని ఎంచుకుని ఎంత విజయాలైనా సాధించవచ్చునని నిరూపించిన జాతిపిత మహాత్మ గాంధీ ప్రపంచానికే ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా అనానసపరు. శేషగిరి భవన్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళ్లర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు కోల్పోయారని, అలాంటి వ్యక్తుల ఆశయాలకు అనుగుణంగా నేడు పాలన సాగడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు అధిగమించేందుకు ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి, కె.రత్నకుమారి, గోనే సురేష్, లక్ష్మి నారాయణ, భాగ్యలక్ష్మి, షాహీన్, షమీమ్, విజయలక్ష్మి, నాగయ్య, సోమయ్య, సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల కంటే అన్నదానం మిన్న

కొత్తగూడెం టౌన్ , అక్టోబర్ 02, ప్రభాతవార్త

అన్ని దానాల కంటే అన్నదానం మిన్నఅని టిపిసిసి జనరల్ సెక్రటరి ఎడవల్లి కృష్ణ అన్నారు. పట్టణంలోని బిసి సెల్ పట్టణాధ్యక్షులు పల్లవు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విక్కిబాయ్స్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.బ్లాక్ డెలికేట్ రాయల శాంతయ్య, లక్ష్మీదేవిపల్లి మండలాధ్యక్షులు సకినాల వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ప్రకుద్దీన్, పాల్వంచ పట్టణ బిసిసెల్ అధ్యక్షులు చారి మైనార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు జరీనా, పట్టణ మైనార్టీ సెక్రటరీ జైజుద్దీన్, మహిళా నాయకురాలు వాలి, గడ్డిగుట్ట నరేష్, జక్కుల శ్రీనివాస్, సాంబయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీకి యడవల్లి కృష్ణ నివాళి

కొత్తగూడెంటౌన్ 01, అక్టోబర్ 02, ప్రభాతవార్త

సూపర్ సెంటర్‌లో మహాత్మా గాంధీజీ విగ్రహానికి టిపిసిసి జనరల్ సెక్రటరి యడవల్లి కృష్ణ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆంగ్లేయుల పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకుల్లో అగ్రగణ్యులు గాంధీజీ అని, ఆయన సిద్ధాంతాలను అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ డెలికెట్ రాయల శాంతయ్య, రాయల శాంతయ్య, పట్టణాధ్యక్షులు బొమ్మిడి మల్లిఖార్జునరావు, లక్ష్మిదేవిపల్లి మండలాధ్యక్షులు సకినాల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం బిసి సెల్ పట్టణాధ్యక్షులు పల్లవు వెంకటేశ్వర్లు, ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్‌టి యుసి సెక్రటరి జలీల్, చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ప్రకుద్దీన్, పాల్వంచ పట్టణ బిసిసెల్ అధ్యక్షులు చారి మైనార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు జరీనా, పట్టణ మైనార్టీ సెక్రటరీ జైజుద్దీన్, మహిళా నాయకురాలు వాలి, గడ్డిగుట్ట నరేష్, జక్కుల శ్రీనివాస్, సాంబయ్య, గుట్ట నరేష్, గుంటి రాంచందర్, మొద్దు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి

పాల్వంచ, అక్టోబర్ 02, ప్రభాతవార్త

శాస్త్రి రోడ్డులో గల గాంధీజీ విగ్రహానికి టిపిసిసి జనరల్ సెక్రటరి యడవల్లి కృష్ణ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు నూకల రంగారావు, ఓబిసి నాయకులు బానాల నర్సింహారి, ఎస్.కె.జలీల్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్.కె.చాంద్‌పాషా, చావా వీరయ్య చౌదరి, వీరు నాయక్, సాంబయ్య, బాలు నాయక్, రాము నాయక్, సూర్య కిరణ్, తాటి శ్రీను పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళి

చండ్రుగొండ, అక్టోబర్ 02, ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంగం మండలాధ్యక్ష కార్యదర్శులు పసుమర్తి శేషగిరిరావు, నర్సింహారావులు బస్టాండ్ వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వరరావు, కుక్కడపు రామారావు, రామకృష్ణ కిరణ్, సంకా కృపాకర్, కుక్కడపు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో సిసి రోడ్డు పనులకు భూమిపూజ



అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని మోడల్‌కాలనీలో నూతనంగా మంజూరైన సిసి రోడ్డు పనులకు సోమవారం భూమిపూజ చేశారు. రూ.10లక్షల పంచాయతీ ప్రత్యేక నిధులతో చేపట్టిన పనులకు ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాసరావులు హాజరై కొబ్బరి కాయకొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్లపాటి సుమతి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, ఉప సర్పంచ్ జగన్నాధం, చిప్పనపల్లి బజారి పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో గల విగ్రహానికి, మండల పరిషత్ కార్యాలయంలో గల గాంధీ విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకొని భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్ముని అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, వైస్‌ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సూపరింటెండెంట్ ప్రసాద్, ఐఓ హరికృష్ణ, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు, ఉమా మహేశ్వరరావు, సుమాకర్, చందు, శ్రీను, పుల్లారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.60కోట్లతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



దమ్మపేట, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాచారం దేవాలయానికి రూ.1.60కోట్లతో మంజూరైన సిసి రోడ్డు పనులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఆర్అండ్‌బి రోడ్డు నుండి ఆలయం వరకూ భక్తుల సౌకర్యార్థం సిసి రోడ్డు మంజూరి చేయించడం పట్ల ఎమ్మెల్యేకు దేవస్థాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి మరలా మీరే గెలవాలని ఆశీర్వదించారు. గ్రామస్థులు శాలువాత సత్కరించారు. అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, దొడ్డాకుల రాజేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ వెంకమ్మ, దారా యుగంధర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):

జాతి పిత మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తన స్వగ్రామమైన తాటి సుబ్బన్నగూడెంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమదారులను ఏకతాటిపైకి తెచ్చి అహింసతో దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన మహనీయుడని, ప్రపంచానికి సత్యం, అహింస మార్గాలను చూపిన మహానుభావుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, దమ్మపేట ఉప సర్పంచ్ ధార యుగేందర్, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావు జోగేశ్వరరావుకు సన్మానం



దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):

తెలంగాణ ఆయిల్ ఫామ్ అడ్వైజరీకమిటీ బోర్డు మెంబర్‌గా నియమితులైన రావు జోగేశ్వరరావును అశ్వారావుపేట ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటీ వారు సోమవారం నారవారిగూడెం నర్సరీలో జరిగిన కార్యక్రమంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ గ్రోవర్స్ సొసైటీవారు, పామాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని విగ్రహానికి వినతిపత్రం




దమ్మపేట, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):

మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు. గాంధీ జయంతి పురస్కరించుకొని తమ తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాలను ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎన్నో రోజులుగా సమ్మె చేస్తున్నా మా గోడు ప్రభుత్వం వినడం లేదన్నారు. స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీకి అయిన మా బాధ అర్థం చేసుకొని ఆ పాలకులకు మా బాధల్ని డిమాండ్‌లను తీర్చమని చెబుతాడని మా డిమాండ్‌లను ఆ మహాత్మునికి ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు, మండలంలోని ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం కావాలంటే కెసిఆర్ రావాలి

## - ఎంపి నామకు భారీ ర్యాలీతో స్వాగతం-వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలి

వైరా,అక్టోబర్02,(ప్రభాతవార్త): వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములునాయక్, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా రింగు రోడ్డు వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ ర్యాలీతో కమ్మవారి కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. రింగు





రోడ్డు నుండి కమ్మవారి కళ్యాణ మండపం వరకు రోడ్డు బిఆర్ఎస్ శ్రేణులతో జనసమూహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. దశాబ్దాల కాలంగా వెనుకబడిన తెలంగాణ రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చారని, లక్షల కోట్లతో ప్రాజెక్టులు నిర్మించి రైతుల కళ్ళల్లో వెలుగులు నింపారని అన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌ను గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రాములునాయక్ వైరా అభ్యర్థిని గెలిపించుకుంటారని అన్నారు. జాతీయ పార్టీలు గ్యారంటీ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మవద్దని ప్రజలు గుర్తించుకోవాలని అన్నారు. గ్యారంటీ లేని పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన సర్వే ప్రకారం ముఖ్యమంత్రి తనకు టికెట్ ఇచ్చారని, వైరా నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని, తన బావగారైన ఎమ్మెల్యే రాములునాయక్ శ్రీకృష్ణుడు లాంటివాడని, నేను అర్జునుడిలా ఉంటానని అన్నారు. నియోజకవర్గంలో ఇద్దరం ప్రజల కోసం పనిచేస్తామని, నేను ఎప్పటికి ముక్కు సూటిగానే మాట్లాడతానని, కొందరికి నచ్చకపోవచ్చని అన్నారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం పార్టీ కోసం పనిచేస్తానని అన్నారు. మదన్‌లాల్ గెలుపు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, వైరా మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి పావని, మార్కెట్ చైర్మన్ పసుపులేటి



మోహన్‌రావు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొత్తా వెంకటేశ్వరరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, మరికంటి దేడికుమారి, ఏదునూరు పద్మజ, దారెల్లి పవిత్రకుమారి, వనమా చిన్ని, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, ఏదునూరి శ్రీనివాసరావు, మరికంటి శివ, ఆదూరి ప్రేమ్‌కుమార్, దొంతెబోయిన గోపి, దేవరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల వినతి

కొణిజర్ల,అక్టోబర్02,(ప్రభాతవార్త): ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కలిపించాలని కనీస వేతనం రూ.26వేలు గౌరవ వేతనం అందించి తమను ఆదుకోవాలని ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె సోవారం ఐదు రోజుకు చేరుకుంది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో తమ సమస్యల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సమ్మెతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నారు. ఇందులో భాగంగా అక్టోబర్2న మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఆశా వర్కర్లు, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో గాంధి చిత్రపటానికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు



ఏ.రామారావు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం రూ.18వేలు నుండి రూ.26వేలు వరకు అందించాలని ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలు అందించాలని, నాణ్యమైన యూనిఫాంలో అందించాలని తదితర డిమాండ్లను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని లేని యెడల ఆందోళన మరింత ఉధృతం చేసి సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆశా వర్కర్లు జగ్గారావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, సాయిబి, రమణ, ఎం.జ్యోతి, ఏసుమని, పద్మ, శోభ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత గాంధీ

కామేపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త): దాదాపు 200 సంవత్సరాల పాటు భారతదేశాన్ని పరిపాలించి, మన దేశ సంపదను కొల్లగొట్టిన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసాయుత మార్గంలో వెళ్ళగొట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహానుభావుడు మహాత్మాగాంధీజీ అని, ఎన్నో దేశాలకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచిపోయారని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కొనియాడారు.కామేపల్లి మండల పండితాపురం లో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... సూర్య,చంద్రులు ఉన్నంతవరకు భారతదేశానికి మహాత్మాగాంధీ జాతిపితగా నిలిచిపోతారని, గాంధీజీ చేసిన క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ లాంటి కార్యక్రమాల ద్వారా దేశానికి విముక్తి తెచ్చి పెట్టారని, గాంధీజీ త్యాగం సేవలను ఈ దేశం ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని, స్వాతంత్ర్యం అనంతరం ఏలాంటి పదవీకాంక్ష లేకుండా నిస్వార్థమైన జీవితం గడిపారని, అంటరానితనం నేరమని, దళితులను హరిజనులని నినాదించిన మహా వ్యక్తి మహాత్మాగాంధీజీ అని మల్లిబాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మొగిలి ముత్తిలింగం, బానోత్ వీరనాగులు, బాదావత్ నాగరాజు, భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

కామేపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి పోరాడిన మహోన్నత వ్యక్తి అని అహింస పద్ధతిలో పోరాటం చేసి ఎన్నో సంవత్సరాలుగా పాలించిన బ్రిటిష్ వారిని పారద్రోలి ఈ దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానుభావుడని, ఆ మహానుభావుడి బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, మండల నాయకులు నల్లమోతు వెంకట నర్సయ్య, ఉప సర్పంచ్ బానోతు బాబు, భూక్యా లాలునాయక్, బాలు, కొర్ర రాములు, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, మహిళా నాయకురాలు కొర్ర ద్వాలి, యన్నమాల సుశీల, తాళ్లూరి జనార్దన్, దీవెల రంగయ్య, భూక్యా సీతారాములు, ఎరుకుల రాములు, డానియల్, యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, అలోతు మోహన్, మాలోతు ప్రేమ్‌కుమార్, ఎర్ర తిరుపతిరావు, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు టీటీఎఫ్ మద్దతు

కామేపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):



కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు గత 22 రోజులుగా నిరవధికంగా న్యాయపరమైన సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని టీఎస్ టీటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ వీరునాయక్ సోమవారం సందర్శించి సంపూర్ణ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పే స్కేల్ కల్పించాలని, గ్రాట్యూటీ, జీవిత భీమా, ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీ టీఎఫ్ జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్, రాష్ట్ర నాయకులు శ్యాంలాల్, మండల నాయకులు సీతారాం, రాము, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి అక్టోబర్ 02 (ప్రభాతవార్త): మండల కాంగ్రెస్ అధ్యక్షతన కొత్తకొండలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటం లో స్వరాజ్యం ఉప్పు సత్యాగహం అహింస పోరాటం లాంటి స్ఫూర్తిదా యకమైన ఉద్యమాలతో స్వతంత్ర భారతదేశంలో సాధించడంలో కీలకపాత్ర పోషించి బాపూజీగా పేరుకు వచ్చిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని కొనియాడారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి



తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త

అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిపిఎం జిల్లా నాయకులు మాచర్ల భారతి, మాదినేని రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన మండల సిపిఎం కమిటి సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల పన్నుల ద్వారా వచ్చిన సొమ్మును తమ పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాల రూపంలో అందించే విధంగా చట్టబద్ధమైన అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరిని గ్రామ సభల ద్వారా గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, ముచ్చింతల చెన్నయ్య, షేక్ నన్నేసాహెబ్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబును పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకులు ఎండి. బాబు ఇటీవల కిడ్నీకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకుని సోమవారం ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న తల్లాడ మండల పర్యటనలో ఉన్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బాబు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటానని ఈ సందర్భంగా సండ్ర హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి దీక్షకు కనగాల సంఘీభావం

తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపటాన్ని నిరసిస్తూ తల్లాడ టిడిపి మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన నిరసన దీక్షలో మాట్లాడుతూ రాజకీయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన చంద్రబాబు నాయుడిని పథకం ప్రకారం జైలుకు పంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులు కనగాల సాంబశివరావు కూచిపూడి వెంకటేశ్వరరావుకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని రాము, ఎల్లంకి వెంకటేశ్వరరావు, కొమ్మినేని నరసింహారావు, కొమ్మినేని సత్యనారాయణ, మొక్కా కృష్ణార్జున్, దగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### రాజకీయ అవసరాల కోసం స్వార్థపరుల మాటలు నమ్మవద్దు

తల్లాడ, అక్టోబర్ 02, ప్రభాతవార్త

రాజకీయ అవసరాల కోసం స్వార్థపరుల మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఆర్‌టి గార్డెన్‌లో గృహలక్ష్మి పథకం క్రింద మంజూరైన లబ్దిదారులకు అర్హతా పత్రాలను అందజేసిన అనంతరం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కొంత మంది పబ్బం గడుపుకోవటం కోసం వస్తుంటారని, తాను మాత్రం ప్రతి గ్రామాన్ని 50 సార్లు సందర్శించడం జరిగిందని గుర్తు చేశారు. కొందరు దళితబంధు ఇవ్వాలని ఆందోళన చేయగా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ వ్యాప్తంగా దళితబంధు పథకం అమలుచేస్తామని హామి ఇవ్వడంతో మైండ్ బ్లాక్ అయి ఏం చేయాలో తెలియక దళితబంధుకు మంజూరైన నగదు బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని అనడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయటం కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని, అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని, మాయమాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని అన్నారుగూడెం, బిల్లుపాడు, వెంగన్నపేట గ్రామాల్లో ఎమ్మెల్యే సండ్ర శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు సండ్రకు స్వాగతం పలికారు.



## దళిత బంధు మంజూరు పట్ల...

### ఏరుగట్లలో అంబరాన్నంటిన దళితుల సంబరాలు



పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు పథకం మంజూరు చేయటం పట్ల మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామానికి చెందిన దళితులు సోమవారం పెద్ద ఎత్తున ర్యాలీ, పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలేఖ్య, మండల టీఆర్ఎస్ నాయకులు లక్కినేని వినీల్ స్వగ్రామం కావడంతో ఏరుగట్ల గ్రామంలో దళితబంధు సంబరాలు అంబరాన్నంటాయి. కేసీఆర్ దళితుల పట్ల ఎంతో ప్రేమతో నియోజకవర్గంలోని దళితులందరికి పథకంను మంజూరు చేయటం గొప్ప వరమని, దీంతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండుకున్నాయని ఎంపిపి ఈ సందర్భంగా తెలిపారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ, మేళతాళాల నడుమ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు టీఆర్ఎస్ నాయకులు వినీల్‌బాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, నేతుల వెంకటి, సత్యనారాయణరెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గాంధి జయంతి వేడుకలు



పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

జాతి పిత మహాత్మాగాంధి జయంతి వేడుకలను సోమవారం పెనుబల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి లక్కినేని అలేఖ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, గ్రామ సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ఎంపిఓ, పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలుచేయాలని, మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్దరించాలని, అడిడేషన్‌లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని తదితర డిమాండ్లతో గాంధీ జయంతి రోజైన సోమవారం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన దేశ వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా వియం. బంజర్‌లోని మహాత్మాగాంధి విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమల అరుణ్ ప్రతాప్, పులిచర్ల నాగ ప్రసాద్, బొర్రా కోటేశ్వరరావు, వేముల రవికుమార్, కె. సలీం, పొదిల భాస్కర్, తెల్లగొర్ల జనార్దన్, కిరణ్‌కుమార్, ఎస్‌కె. బాజి, జోనెబోయిన శ్రీనివాసరావు, జిల్లెల శ్రీనివాస్, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.




## గృహలక్ష్మి పట్టాలు పంపిణీ



కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త

కల్లూరులో రైతు వేదిక వద్ద సోమవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు పక్కా గూడు నిర్మించుకునేందుకు లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. 3 లక్షలు దశలవారీగా, దఫాలవారీగా నిర్మించుకునేందుకు మహిళల ఖాతాలో జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా 600 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే గృహలక్ష్మి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల రాస్తారోకో



కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త

కల్లూరులో గ్రామ పంచాయితీ కార్మికులు జాతీయ రహదారిపై సోమవారం రాస్తా రోకో కార్యక్రమం చేపట్టారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామిని అమలుపరచాలని, కనీస వేతన చట్టం వర్తింపజేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని, క్రమబద్దీకరించాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడల కృష్ణ, వజీర్‌మియా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం కల్లూరులో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు నగేష్, సురేష్, నాయుడు సత్యనారాయణ, గాంధి, నరసింహారావు, నవీన్ పాల్గొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కప్పలబంధం గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో గాంధి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు గోను వెంకట కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వి. నరసింహారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, మత్తిని శ్రీనివాసరావు, గాదె ప్రసాద్, షేక్ చిన్న మస్తాన్, షేక్ రఫీ, మత్తిని వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, మత్తిని భూషణం, షేక్ బాబు సాహెబ్, షేక్ రహీం, పఠాన్ ఖాన్, వాళ్ళ భద్రయ్య పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం: ఉన్నం

*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

దేశ స్వాతంత్ర్యం కోసం అహింసను ఆయుధంగా చేసుకుని పోరాటం చేసి సాధించిన జాతిపిత మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. జాతిపిత మహాత్మాగాంధీ 153వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రీ

జయంతిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపలి ్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రీ చిత్రపటంలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపలి ్ల ఎంపిపి వజ్జా రమ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, ఎంపిటిసి



మెంబర్ శీలం వెంకటలక్ష్మి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, యాతాకుల భాస్కర్, కొండా కనకప్రసాదు, కందరబోయిన భానుప్రసాదు, బచ్చలకూరి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, కైలాసపు వెంకటేశ్వర్లు, కాటూరి ప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కుక్కల సామేలు, బట్టపోతుల ప్రకాశం, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటంకు నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. అంతేకాక, స్దానిక పెట్రోల్‌బంక్ సెంటర్ నందు గల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహంకు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి తెల్లగొర్ల లింగస్వామి, సభ్యులు గెల్లా జగన్‌మోహన్‌రావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రకాషరావు, పొన్నగాని శ్రీనివాసరావు, జివి రమణగుప్తా, వల్లంచెట్ల భాస్కరరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, భవనాసి దుర్గారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గువ్వలగూడెంలో ఖాళీ బిందెలతో రాస్తారోకో

*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

గువ్వలగూడెం గ్రామం లోని ఎస్సీ కాలనీకి చెందిన దళితులు మిషన్ భగీరద తాగునీటి కోసం ఖాళీ బిందెలతో సోమవారం ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో ఆందోళన చేపట్టారు. గత 15 రోజులుగా గ్రామంలో మిషన్ భగీరద తాగునీరు సరఫరాలో అంతరాయం కలగటంతో దళితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మిషన్ భగీరద మంచినీటి సరఫరాతో పాటు గ్రామానికి సమీపంలోని గంగమ్మతల్లి గుడి వద్ద గల బోరు ద్వారా గ్రామం మొత్తంకు మంచినీటి సరఫరా జరిగేది. అయితే, గత ఏడాది నేషనల్ హైవే



నిర్మాణం పనులకు అడ్డుగా ఉందని బోరును తొలగించడంతో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామానికి సరఫరా అయ్యే మిషన్ భగీరద మంచినీటిని గత ఏడాది నుంచి కేవలం ఎస్సీ కాలనీకి మాత్రమే సరఫరా చేస్తున్నారు. మరొక బోరు నుంచి మిగతా గ్రామస్తులకు నీటి సరఫరా చేస్తున్నారు. అయితే, నేషనల్ హైవేనిర్మాణ పనుల వలన మిషన్ భగీరద పైపులకు లీకేజీ ఏర్పడటం వలన మంచినీరు సరఫరా జరగక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో పర్యాయాలు మండల అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయింది. దీంతో మహిళలు పెద్ద సంఖ్యలో బిందెలతో రోడ్డు పై ధర్నా, రాస్తారోకో చేపట్టారు. పోలీసులు చొరవతో నేషనల్ హైవే అధికారులతో సంప్రదించి మంచినీటి సరఫరాకు ఒప్పించడంతో వారు ధర్నా, రాస్తారోకో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమస్తా నాగరాజు, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరు ఉద్భతం చేయాలి: తమ్మినేని

*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రజా సమస్యల పై పోరు ఉద్భతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. సోమవారం రాజేశ్వరపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఎం నాయకుడు రాసాల కనకయ్యను ఆయన పరామర్శించారు. కనకయ్య ఆరోగ్య పరిస్దితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. కనపకయ్య త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్దానిక విలేకరులతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజేపిని గద్దె దించడమే లక్ష్యంగా వామపక్ష పార్టీలు, కాంగ్రేస్, ఇతర సెక్యులర్ పార్టీలతో



ఇండియా కూటమి ఏర్పడిందన్నారు. ఈ కూటమితో బిజేపి పార్టీలో వణుకు మొదలైందని ఆయన చెప్పారు. దేశంలో బిజేపి అధికారం చేపట్టిన నాటి నుంచి అరాచకం, అణచివేత, మతోన్మాద పోకడలతో అనాగరికంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన హమీలను విస్మరించి మరొకసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకన్న, మందడపు మురళీకృష్ణ, తోటకూరి రాజశేఖర్, తాళ్ళూరి రవి, యలమద్ది వెంకటేశ్వరరావు, యలమద్ది లెనిన్, చింతలపాటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా రంగాన్ని పరిరక్షించాలి...

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంకు పట్టుకొమ్మగా మూల స్తంభంగా ఉన్న మీడియా రంగాన్ని పరిరక్షించాలని, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా టీయుడబ్ల్యుజే (ఐజేయు) ఇచ్చిన పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం కామేపల్లిలో జర్నలిస్టులు మహాత్ముని విగ్రహానికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్, వైరా డివిజన్ ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, సీనియర్ జర్నలిస్టులు కోటగిరి రాము, చినుముల శ్రీనివాస్, బోడ మంగ్యాజీ నాయక్, జర్పుల రమేష్‌లు మాట్లాడుతూ....దేశంలో స్దిరపరిచే విధంగా మేధావులు, ప్రముఖులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి, రక్షణకు ప్రత్యేక చట్టాన్ని అమలు పరచాలని, దేశవ్యాప్తంగా ఉన్న మీడియా రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం గతంలో ప్రోత్సహించిన విధంగా తోడ్పాటు అందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన జర్నలిస్టులకు వర్తింపజేయాలని, రైల్వే పాసులు, జర్నలిస్టు హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్దలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా రంగాన్ని బలహీనపరిచే చర్యలను తక్షణమే విరమించుకోవాలని ఆ దిశగా ప్రభుత్వాలకు హితవు చెప్పాలని మహాత్మునికి వినతిపత్రాన్ని అందజేశారు. కాగా జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకట నర్సయ్య, అజ్మీర శివ, దీవెల రంగయ్య, తాళ్లూరి జనార్దన్, ఎర్ర తిరుపతిరావు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. యూనియన్ ఆధ్వర్యంలోజర్నలిస్టులు ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్‌లకు కూడా వినతిపత్రంను అందజేశారు.




## టిడిపి నిరసన దీక్షలు



*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లేకార్డులు చేతబట్టి నిరసన దీక్షలు చేపట్టారు. నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. రాజమండ్రి జైలులో నారా చంద్రబాబునాయుడు చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా తాము ఈ దీక్షలు చేపట్టినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, మండల టిడిపి కార్యదర్శి నలమాసు మల్లయ్య, నాయకులు సూరపనేని రామకృష్ణ, గోగినేని వెంకట సీతారామారావు, సుగుణమ్మ, అక్కినేని నాగేశ్వరరావు, పావులూరి వెంకటేశ్వరరావు, తాటికొండ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల వినతి

*నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:*



మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వేపాసులను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ టియుడబూ ్ల్యజే (ఐజేయు) కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నేలకొండపల్లి లోని పెట్రోల్‌బంక్ సెంటర్ నందు గల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహంకు పలువురు జర్నలిస్టులు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముగిసిన స్వచ్ఛత హీ సేవా

*కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :*

కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ అజ్మీరా అర్జున్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సభ నిర్వహించి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో చేపట్టిన వివిధ పనులను వివరించి, ఉపాధి హామీ పథకం కొత్త పనులను గుర్తించి వాటిని హాజరైన ప్రజలకు వివరించారు. ఆయుష్మాన్ భారత్ పథకంపై డాక్టర్ నెల్లూరి చందన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ పాలకవర్గం సభ్యులు కన్నమాల వెంకటేశ్వర్లు, రాయల లక్ష్మణ్‌రావు, జీపీ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య మిత్ర పాల్గొన్నారు.





## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలి: కలెక్టర్



**కొత్తగూడెం, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**
మీ సేవ, ధరణిలో ఉన్న పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం జిల్లాలోని తహసీల్దార్లలో రిజిష్టర్లతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ... పెండింగ్ ధరఖాస్తుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసీల్దార్లు తమ మండలాల్లో జీవో నంబర్ 58,59,76 ధరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అసంపూర్తిగా ఉన్న పనులను ఈ నెల 4వ తేదీ కల్లా పూర్తిగా చేసి నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్వో రవీంద్రనాథ్, ఏవో గన్యా, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.



## ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటిచెప్పిన మహనీయుడు గాంధీజి

### - కలెక్టరేట్‌లో గాంధీజయంతి

**కొత్తగూడెం, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**
ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటిచెప్పిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్ముడు ఏది చెప్పారో అది ఆచరించాడని, అహింసా సిద్ధాంతాన్ని నమ్మి ప్రపంచ దేశాల మద్దతు పొందారని అన్నారు. అహింసతోనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ కలలు కన్న ఆశయాలు కోసం కృషి చేస్తున్నాయని అన్నారు. స్వచ్ఛభారత్ పథకాన్ని మిషన్ కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఏ పీడీ మధుసూధన్ రాజు, జిల్లా రెవెన్యూ అధికారి రవీంద్రనాథ్, ఏవో గన్యా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు రాలేదని సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలిపిన యువకులు

### - ఫలించిన పొంగులేటి ప్రయత్నం

### - పొంగులేటి హామీతో సెల్ టవర్ దిగిన ఇద్దరు వ్యక్తులు

**చుంచుపల్లి, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**
మండలంలోని గౌతంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాయాబజార్‌కు చెందిన శివ, బన్ను అనే ఇద్దరు వ్యక్తులు ఇళ్ల స్థలాలు రాలేదని మనస్తాపంతో రుద్రంపూర్‌లో ఉన్న సెల్ టవర్ ఎక్కి సోమవారం నిరసనకు దిగారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... ఇటీవల కాలంలో మండలంలోని గౌతంపూర్ పంచాయతీ పరిధిలో ఉన్న మాయాబజార్ ప్రాంతంలోని ఇల్లు కోల్పోయిన వారికి ఈ మధ్య కాలంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాతకొత్తగూడెం ప్రాంతంలో భూ పంపిణీ కార్యక్రమం 3వ తేదీన నిర్వహించనున్నారు. అందులో వారిపేరు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై రుద్రంపూర్‌లోని టవర్ ఎక్కి నిరసన తెలిపారు. మాకు అన్యాయం జరిగిందంటూ వాపోయారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అక్కడికి చేరుకొని ఆర్డీవోతో సెల్‌ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని వారి దృష్టికి తీసుకుపోయారు. టవర్‌పై ఉన్న వ్యక్తులను ఉద్దేశించి అధైర్యపడకండి రాబోయేది మా ప్రభుత్వమే అప్పుడు తప్పకుండా మీకు ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. టవర్‌పై నుంచి కిందకు దింపించారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు ఎదురు కాకపోవడంతో అక్కడ ఉన్న ప్రజలందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఎస్పీ కార్యాలయంలో గాంధీ జయంతి



### - నివాళులర్పించిన జిల్లా ఎస్పీ వినీత్



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మాగాంధీజి 154వ జయంతి సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన గాంధీజి తెల్లదొరలను శాంతి, అహింసా అనే ఆయుధాలతో తరిమికొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారని, ఆ సమయంలో యావత్ భారతావని ఆయన శాంతియుత పోరాటానికి మద్దతు పలికిందని కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారని అన్నారు. ఆ సమయంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తినతకి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురాయ్యయని, వాటన్నింటినీ అధిగమించి గాంధీజి ఓ వ్యక్తినత నుంచిమహాశక్తిలా మారారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్, డీసీఆర్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, రాజు వర్మ, ఆర్‌ఐలు సుధాకర్, కృష్ణారావు, నాగేశ్వరరావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జిల్లా జడ్జి

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 2 – ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీకనకదుర్గ అమ్మవారు పెద్దమ్మతల్లిని జిల్లా జడ్జి. పాటిల్ వసంత్ సోమవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం ఈవో, ధర్మకర్తల మండలి చైర్మన్ మహిపతి రామలింగం, చింత నాగరాజు, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, సంకా రామారావు, గంధం వెంగళరావులు జిల్లా జడ్జికి శేషవస్త్రాల ప్రసాదం అందించారు. దేవాలయం టెండర్ కం బహిరంగ వేలానికి ఈ నెల 3వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 9 షాపులకు వేలంపాట ఉంటుందని చెప్పారు. అమ్మవారి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన 700, 500 మంది కెపాసిటీ కలిగిన రెండు ఏసీ ఫంక్షన్ హాళ్లను ఈ నెల 4వ తేదీన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

# మీడియా కమిషన్ కోసం గళంవిప్పిన జర్నలిస్టులు



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త**
ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభమైన మీడియా రంగాన్ని పరిరక్షించాలని, మీడియాకు భద్రత కల్పించి, మీడియా కమిషన్‌ను వేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలను చేపట్టి జాతిపిత మహాత్మ గాంధీకి మొరపెట్టుకున్నారు. పలు చోట్ల మహాత్మగాంధీతో పాటు ఆర్డీవోలకు, తహశీల్దార్‌లకు మెమోరాండం సమర్పించారు. వైరాలో ఎంపీ నామ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గాంధీచౌక్‌లోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులంతా నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులను చేతబట్టిసేవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు. జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ మాట్లాడుతూ బీజేపీ పాలన వచ్చిన తరువాత మీడియాకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యనిర్వాహక కమిటీ బీహార్ రాజధాని పాట్నాలో తీసుకున్న నిర్ణయం మేరకు గాంధీ జయంతి రోజును డిమాండ్స్‌డేగా పాటించాలని దేశ వ్యాప్త పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఖదీర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జనత శివ, దువ్వా సాగర్, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, రమేష్, పెండ్ర అంజయ్య, కళ్యాణ్, సత్యనారాయణ, ఎల్రక్టానిక్ మీడియా జిల్లా నాయకులు మామిడాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.